AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

akshithanews   akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 216 | శనివారం 6, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321




2లో

## రైతులు ధైర్యంగా ఉండాలి

### ఎండిన పంటపొలాలు పరిశీలించిన కెసిఆర్

రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు.

## జన జాతరకు జన సమీకరణ

తుక్కుగూడ సభకు భారీగా ఏర్పాట్లు
నేటి ఎన్నికల సభకు హాజరవుతున్న అగ్రనేతలు
అసెంబ్లీ తరహాలో చరిత్ర సృష్టించాలని రేవంత్ లక్ష్యం

జన జాతర సభకు భారీ జన సమీకరణకు కాంగ్రెస్ సంసిద్ధమైంది. తుక్కుగూడలో జరుగనున్న కాంగ్రెస్ సభను ప్రతిష్టాత్మకంగా భావించి భారీ జన సమీకరణకు కాంగ్రెస్ శ్రేణులు ఊవిళ్లురుతుండ్రు. సభకు కాంగ్రెస్ అతిరథ మహారథులు హాజరు కానున్నారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి దిగ్గజ నేత, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. ఈ సభలోనే కాంగ్రెస్ న్యాయ్ మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారు.రైతులు,మహిళలు, యువతను ఆకర్షించే విధంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేసి బిజేపి అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టనున్నారు.



వార్త 5లో



## ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

హెచ్‌సిఎ తీరుపై దానం ఆగ్రహం
సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి

వార్త 2లో



## పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ

ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్మణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు.

- కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- పంటలకు కనీస మద్దతు ధరలు
- వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ రద్దు
- మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు
- దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ
- విద్యారుణాల రద్దుకు నిర్ణయం
- పెట్రోల్,డీజిల్ ధరల తగ్గింపు
- ప్రతి పేద కటుఉంబానికి ఏటా లక్ష నగదు బదిలీ
- యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
- రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తలగింపు
- రైల్వేల ప్రైవేటీకరణ నిలిపవేత..అగ్నిపథ్ రద్దు
- ఎలక్టోరల్ బాండ్స్,పెగాసస్, రఫేల్ అంశాలపై పూర్తి స్థాయి విచారణ

వి వ రా లు 2లో..

## బిజెపి నేతలకు మతిభ్రమించింది

### కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు

వివరాలు 2లో..



భారతీయ జనతా పార్టీ నేతలకు మతి భ్రమించినట్లుందని మాజీమంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ నాయకులకు మతిమరుపు ఎక్కువై పోయినట్లుందన్నారు. అసలు వారు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు. నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అడ్డంగా బుక్కవుతున్నారు.



## దేశాన్ని అదోగతి పాలుచేసిన మోడీ జోడీ

నకిరేకల్ ఎమ్మెల్యే విమర్శలు

వార్త 2లో



## కవితను ప్రశ్నించనున్న సిబిఐ

వార్త 2లో



వార్త 2లో

## శాంతి స్వరూప్ కన్నుమూత

తొలి తెలుగు న్యూస్ రీడర్గా ప్రఖ్యాతి
సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం

## హామీల అమలుకు నోట్లు ముద్రిస్తారా

### కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రకటించిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో నోట్ల ముద్రణ ఏమైనా చేస్తారేమో... తెలియడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతులు, మహిళలు, యూత్ టార్గెట్‌గా ఈ మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసింది. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శాసనసభ ఎన్నికల్లో డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన అనేక హామీలను ముందుగా కాంగ్రెస్ అమలు చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్, మహిళ డిక్లరేషన్, ఎస్సీ.. ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయాలన్నారు. దళితుడని బాబూ జగ్జీవన్ రామ్‌ను ప్రధాని కాకుండా కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలను జగ్జీవన్ రామ్ వ్యతిరేకించారన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించటానికి జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.





## తనిఖీల్లో అబిడ్స్‌లో 40 లక్షలు పట్టివేత

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం నగరంలోని అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్టీసీ బస్సులు, కార్లు, జీపులు, ఆటోలు ఇతర వాహనాలను తనిఖీలు చేశారు. ముత్యాలు, రాజేష్ అనే ఇద్దరు వ్యక్తులు సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.40 లక్షలను సీజ్చేశారు. ఇద్దరని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి వ్యక్తి రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని పోలీసలు తెలిపారు.

## అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయాయి

తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్నపేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారన్నారు.

# బిజెపి నేతలకు మతిభ్రమించింది

## కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ నేతలకు మతి భ్రమించినట్లుందని మాజీమంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ నాయకులకు మతిమరుపు ఎక్కువై పోయినట్లుందన్నారు. అసలు వారు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు. నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అడ్డంగా బుక్కవుతున్నారు. సోషల్ మీడియాలో నవ్వుల పాలవుతున్నారు బీజేపీ నాయకులు. సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ మన దేశ ప్రధానులని ఓ ఇద్దరు బీజేపీ లీడర్స్ పేర్కొన్నారు. వీరి అజ్ఞానానికి దేశ ప్రజలందరూ నివ్వెరపో తున్నారు. ఇక ఆ ఇద్దరు బీజేపీ లీడర్స్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నార్త్‌కు చెందిన ఓ బీజేపీ అభ్యర్థేమో సుభాష్ చంద్రబోస్ మన దేశ ప్రథమ ప్రధాని అని అంటారు. దక్షిణాదికి చెందిన మరో బీజేపీ నాయకుడేమో మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఇలాంటి వారంతా ఎక్కడ డిగ్రీలు చేశారని వ్యంగ్యంగా కేటీఆర్ ప్రశ్నించారు. భారతదేశ ప్రథమ ప్రధాని సుభాష్ చంద్రబోస్ అని ఓ టీవీ ఇంటర్వ్యూలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ పేర్కొన్నారు. మరో బీజేపీ ఎంపీ అభ్యర్థి కే అన్నామలై ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలను విన్న నెటిజన్లు వీరిద్దరూ వాట్సాప్ యూనివర్సిటీ స్టూడెంట్స్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరు నేతలు మాట్లాడిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

## హెచ్‌సిఎ తీరుపై దానం ఆగ్రహం

## సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ టికెట్ల అమ్మకంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంహైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు టికెట్స్ దొరకకపోవడం దారుణమన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోందన్నారు. వేలాది టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, స్పోర్ట్స్ మినిస్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తాను డీఎన్ఆర్ అకాడమీని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో టికెట్స్ దొరకకపోవడానికి ప్రధాన కారణం హెచ్‌సీఏ అని ఆరోపించారు. హెచ్‌సీఏ కాంప్లమెంటరీ పాస్ బ్లాక్‌లో అమ్మేతోందన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ క్రీడాకారుడు ఉండేలా చూడాలన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం దారుణమన్నారు. కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తంపై చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్‌లలో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. చెన్నైలో కూడా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నారని మండిపడ్డారు. వేయిరూపాయల టిక్కెట్ పదివేలకు అమ్ముతున్నారని అన్నారు.

# శాంతి స్వరూప్ కన్నుమూత

## తొలి తెలుగు న్యూస్ రీడర్గా ప్రఖ్యాతి

## సిఎం రేవంత్, కెసిఆర్ సంతాపం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం శాంతిస్వరూప్ గుండెపోటుతో యశోదా ఆస్పత్రిలో చేరారు. శాంతిస్వరూప్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు శాంతి స్వరూప్ వార్తలు చదివారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తొలి తరం న్యూస్ రీడర్‌గా తెలుగు ప్రజలు అందరికీ సుపరిచితులైన శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. 1983 నుంచి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేసుకున్నారని రేవంత్ కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని రేవంత్ పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలను చదివే తొలితరం న్యూస్ రీడర్‌గా శాంతిస్వరూప్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కేసీఆర్ తెలిపారు. మీడియా రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. శాంతిస్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# దేశాన్ని అదోగతి పాలుచేసిన మోడీ జోడీ

## రైతులను మోసం చేసి పొలంబాట పట్టిన కెసిఆర్

## నకిరేకల్ ఎమ్మెల్యే విమర్శలు

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా జోడి కలిసి దేశాన్ని అధోగతి పాలు చేశారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా వికాస్ భారత్ అంటూ అబద్దాలాడుతూ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శలు గుప్పించారు . నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ కేసీఆర్ ఓట్ల కోసమే కరువు పర్యటనలు చేస్తూ దొంగ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతో కరువు రాలేదని ప్రజలకు కూడా తెలుసన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి.. కేసీఆర్ ఖాళీ గల్లా పెట్టెను మిగిల్చారని వేముల అన్నారు. బిడ్డను ఈడి వెంటాడుతుంది కొడుకును తండ్రిని ఫోన్ టాపింగ్ వేటాడుతుందని చెప్పారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని వేముల వీరేశం కోరారు.

# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవసారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికవృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్క్‌లన్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

# పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ

## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

## పంటలకు కనీస మద్దతు ధరలు

## వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ రద్దు

## మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు

## దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ

## విద్యారుణాల రద్దుకు నిర్ణయం

## పెట్రోల్,డీజిల్ ధరల తగ్గింపు

## ప్రతి పేద కటుఉంబానికి ఏటా లక్షనగదు బదిలీ

## యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన

## రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తలగింపు

## రైల్వేల ప్రైవేటీకరణ నిలిపవేత..అగ్నిపథ్ రద్దు

## ఎలక్టోరల్ బాండ్స్,పెగాసస్, రఫేల్ అంశాలపై పూర్తి స్థాయి విచారణ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్షణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50 శాతం పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50 శాతం పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది. . ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రద్దు చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ. 4 వందలు ఇస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను పొందుపరిచారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడారు. మా మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నాం. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రెంటీస్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తాం. దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తాం. 'మహిళా న్యాయ్' కింద పేద ఇంటి ఆడవారికి ఏటా రూ.లక్ష సాయం చేస్తాం. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టాలకు హామీ ఇస్తున్నాం. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తాం. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతాం. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నాం. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతో ందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని చిదంబరం పేర్కొన్నారు. మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తాం. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాం. తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం అని వెల్లడించారు.

# రైతులు ధైర్యంగా ఉండాలి

## ఎండిన పంటపొలాలు పరిశీలించిన కెసిఆర్





**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోసవుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయా యని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.

# కవితను ప్రశ్నించనున్న సిబిఐ

## అనుమతించిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు.

# అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయాయి

## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు

## ఇక మరోమారు ఓటేసే ధైర్యం ప్రజలు చేయరు

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## పార్టీ నేతల సమావేశంలో హరీష్ రావు

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్నపేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారన్నారు. ఒకసారి మోసపోయారు.. మళ్లీమళ్లీ మోసపోతారా అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ వాళ్లు నట్టేట ముంచారన్నారు. డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. ఇప్పటికీ దిక్కలేదని, అప్పు కట్టాలని రైతులకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని గుర్తు చేశారు. రూ.2లక్షలు రుణమాఫీ కానివాళు బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని, పక్కపార్టీ వాళ్ల ఇండ్ల చుట్టు రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రైతులను గాలికి వదిలేసిండని.. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చురుకు పెడితేనే కాంగ్రెస్ దారికొస్తుందన్నారు. మేం రైతుబంధు ఇస్తామంటే ఎన్నికల కమిషన్‌కు కంప్లయింట్ చేసి ఆపిందని.. రైతుబంధు దుక్కికో.. నాటుకో ఉపయోగపడే డబ్బులు పంట కోతకొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. రైతుబంధు కోసం మేం ఉంచిన డబ్బులు కాంగ్రెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని.. కాంగ్రెస్ పాలనలో కరెంటు మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడంటే అప్పుడు నీళ్లిచ్చామని.. రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ నీళ్లిచ్చారన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారన్నారు.కాంగ్రెస్ పాలనలో నీళ్లు తగ్గి కన్నీళ్లు పెరిగినయన్నారు. రూ.4వేలు పెన్షన్ ఇచ్చే వరకు రేవంత్‌కు అవ్వాతాతల కాళ్లు వత్తాలన్నారు. జనవరి నెల పెన్షన్ రేవంత్ సర్కారు ఎగ్గొట్టిందని.. అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్దాలను ఆమోదించినట్లేనన్నారు. ఆడబిడ్డల ఖాతాల్లో ప్రతినెలా రూ.2500 వేస్తామని రేవంత్ మోసం చేశారని.. కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు చేస్తారని చెప్పారు.

# దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన గొప్ప మేథావి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా వరంగల్ దేశాయిపేట సికేఎం కాలేజీ జంక్షన్ ఆవరణంలో 13వ డివిజన్ లోని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన,సిపిఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్, ప్రగతి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ సొసైటీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుమేకల కరుణాకర్, కార్మికులు దామెర ఏలియా, అధ్వర్యంలో నిర్వహించారు, భారత తొలి ఉపప్రధాని, సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ అనేక సభలు, సమావేశాలు, ర్యాలీలను నిర్వహించారనీ. కానీ అంబేద్కర్ స్వాతం త్ర్యం సిద్ధించే లోపే తన జాతి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని కోరుకున్నారనీ. బాబూ జగ్జీవన్‌రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మిక శాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రి వంటి గొప్ప పదవులు అనుభవించారనీ. దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని పేరు తెచ్చుకున్నారనీ. కానీ దళిత జాతి అభ్యున్నతిలో తన ముద్ర వేయలేకపోయారు.వాస్తవంగా ఆయన ఈ దేశానికి ప్రధాని కావాల్సిన వ్యక్తి. కులం అనే నీడతో ఉప ప్రధాని పదవికే పరిమితమయ్యారనీ స్వాతంత్యం సిద్ధించి 76 వసంతాలైనప్పటికీ దళితుల బతుకుల్లో ఇప్పటికీ మార్పు రాలేదు. ఇప్పటికైనా దళిత నేతలు మనువాద అగ్రకుల పార్టీల నుంచి బయటకు వచ్చి స్వశక్తితో రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందుల సోలోమోన్,స్వామి, డి.విజయ రావు ,విజయ్ కుమార్,మాదాసిరాజు,జన్ను దేవదాస్,జన్ను రవి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ శక్తిని ప్రపంచం ముందు వుంచారు. ముఖ్యం అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామని పోలీస్ కమిషనర్ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో డీసీపీ లు అబ్దుల్ బారి, రవీందర్, జనగామ ఎ. ఎస్పీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీ లు రవి, సంజీవ్తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం ను కలిసిన కార్పొరేటర్లు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరినీ, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ని వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధికా రెడ్డి, సిరంగి సునీల్ కుమార్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జన్ను శిభారాణి అనిల్, ఈదురు అరుణ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం డా. బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలసి కలెక్టర్ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి జగ్జివన్ రాం నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలియని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శనికుడు బాబూజి అన్నారు. ఆయన దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారు. నవభారత నిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారు.సమాజ అభివృద్ధి కోసం ఎన్నో కొత్త చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు.ప్రజలంతా సమానత్వంతో జీవించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న పథకాల ఫలాలు వారికి అందినప్పుడే ఆయన కల సాకారం అవుతుందని తెలిపారు. మహనీయులు లక్ష్యాల సాధన కోసం మనమంతా పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సిఇఒ రాంరెడ్డి,డిసివో సంజీవ రావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్యవాణి, లతో పాటు సీనియర్ సిటిజన్, ఉద్యోగులు ప్రజలు,అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయం... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భారత మాజీ ఉప ప్రధాని, బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమాలు జిల్లాలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద... బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి ఉత్సవాలు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ స్వతంత్ర సమరయోధుడు, సంఘస ంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని, రక్షణ శాఖ మంత్రి, బాబు జగ్జీవన్ రావ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. దేశ స్వతంత్ర సమరయోధుడుగా, గొప్ప రాజకీయ వేత్తగా, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల క్రాంతి రేఖ డా,బాబు జగ్జీవన్ రామ్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని డా,బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జయంతి సందర్భంగా దేశాయిపేటలో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టి,ఎన్,జీ,ఓ,స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్,కార్యదర్శి వేణు పి సదానందం, తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం.సాంబయ్య కార్యదర్శి కె.భానుప్రకాష్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం జయంతి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కార్యాలయంలో ఉప ప్రధాని, సంఘసంస్కర్త కబాబు జగజ్జివన్ రామ్ 116వ జయంతి సందర్బంగా జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బంటు వెంకటేశ్వర్లు జగజ్జివన్ చిత్ర పటానికి పూలమాల వేసి వారిని ఘనంగా స్మరించారు.ఆయన మాట్లాడుతూ జగజ్జివన్ రామ్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకమని, వారు 40సంవత్సరాలు ఎన్నో పదవులు చేసి, అంటరాని తనాన్ని నిర్మూలించటంలో పెద్దన్న పాత్ర పోషించిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. నెహ్రూ క్యాబినెట్ లో పిన్న వయస్సుకుడిగా మొరార్జీదేశాయి ప్రభుత్వ ంలో ఉప ప్రధానిగా దేశానికీ సేవలందించారన్నారు.పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబో యిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు నసీరొద్దీన్ బాబా, రాష్ట్ర దళిత విభాగం అధికార ప్రతినిధి నూకపంగు కాశయ్య, రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంతరాములు రాష్ట్ర టీఎన్టీయుసి ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, రాష్ట్ర బీసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్, గర్దాస్ ప్రభాకర్, గంధం సత్యనారాయణ, సజ్జల వెంకట్రెడ్డి పాల్గొన్నారు.

# మహా నేత డా, బాబు జగ్జీవన్ రామ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో 116 వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవం దేశాయిపేట, లెనిన్ నగర్ లో ఘనంగా నిరేహించరు. ఈ సందర్భంగా అనిల్, యాకేందర్ మాట్లాడుతూ భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు, ఈ దేశ పునర్నిర్మాణంతో ముడిపడినది జగ్జీవన్ రామ్ జీవితం. 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లాలోని చంద్వా గ్రామంలో జన్మించారు. అంటరాని, అస్పృశ్యత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా, మేధావిగా రాణించారు. జగ్జీవన్ రామ్ గురైనాడు. దళితులకు పాఠశాలల్లో ప్రత్యేక నీటి కుండను ఏర్పాటు చేయడంతో సహించలేక ప్రతి కుండను పగులగొట్టి నిరసన వ్యక్తం చేశారు.

# జగ్జీవన్ రాం ఆశయ సాధనకు కృషి



## ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవరాం 116వ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు కె.శంకర్ నాయక్ ఘనంగా శు క్రవారం బైపాస్ వై జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రాం అణగారిన వర్గాల్లో దళిత మేధావిగా ఉండి కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం కూడా ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పొదిల శ్రీనివాస్, ఎంపీపీ పుట్టల సునీత కృపయ, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు , కౌన్సిలర్స్ శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ, జావిద్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ముల్ల గిరి కాంతయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు బాలునాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, ఉబ్బపల్లి కాశయ్య, వెంకటేశ్వర్లు బొంగరాల కిరణ్, కుక్కల సురేష్, బోప్పని నగేష్, దైద రవి సురేష్ పాల్గొన్నారు.



# అక్షిత కథనానికి ఎఫెక్ట్..






అక్షిత
05 Apr 2024 - Page 12
కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కరువు
త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న రైతన్న
చెరువుపల్లి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న విధులు ఎక్కడ..?

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

గురువారం రోజు మండలంలోని చెరువుపల్లి గ్రామంలో పిఎసిఎస్ తిప్పర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కరువు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న రైతన్న అనే అక్షిత తెలుగు దినపత్రికలో కథనం రావడం జరిగింది దీంతో శు క్రవారం తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెక్రటరీ పోలిశెట్టి బిక్షమయ్య అప్రమత్తమై త్రాగునీరు పెట్టించారు. నీళ్లు పెట్టిన సందర్భంగా రైతులు సంతోషంతో అక్షిత తెలుగు జాతీయ దినపత్రికకు యజమాన్యానికి ధన్యవాదములు తెలియజేశారు.

# నివాళులు అర్పించిన జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**



శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ లోని బి ర్మరియ డీఆర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద డిఆర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొంగర మహేష్, జగన్మోహన్, యంజాల బిక్షపతి, గంగం రాజు, సంతోష్ రెడ్డి, మహేష్ గౌడ్, శరత్, పవన్ రెడ్డి,కృష్ణా,శేఖర్, మధు,బిక్షపతి, యాదయ్య, రమేష్ , భరత్ ,నరేశ్, టిల్లు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కూల్చివేత పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**


హన్మకొండ నయీంనగర్ బ్రిడ్జి కూల్చివేత పనులను పర్యవేక్షించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు. నాయిని రాజేందర్ రెడ్డి.హన్మకొండ నయీం నగర్ నాల వద్ద ప్రారంభమైన పాత వంతెన కూల్చివేత పనులు ఎన్నో సంవత్సం ాలుగా ఎదురుచుస్తున్న నయీం నగర్ ప్రజల కల సాకారమైందనీ50 ఏండ్ల తర్వాతా కొత్త వంతెన నిర్మాణం కానుందనీ ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతే సమీప ప్రజలు వరద ముంపు నుంచి బయటపడే అవకాశం.ఉందన్నారు.కార్యక్రమం లో కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# ప్రమాదంలో భారత ఫెడరల్ వ్యవస్థ




గత పదేళ్లుగా 2014 నుంచి 2024 వరకు భారత ఫెడరల్ వ్యవస్థ (సమాఖ్య విధానం)పై దాడులు జరుగుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించటం, గవర్నర్లను రాష్ట్ర ప్రభుత్వాలపై ఉసిగొల్పడం, రాష్ట్రాలలో తమకు నచ్చని పార్టీలు అధికారంలో వున్న చోట, ఆ పార్టీలను చీల్చటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రయత్నించటం మొదలగు చర్యలన్నీ ఫెడరలిజంపై దాడులుగానే భావించాలి. మార్చి 31న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.నాగరత్న హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు తీసుకున్న నిర్ణయాలను జస్టిస్ నాగరత్న తన ప్రసంగంలో ప్రస్తావించారు. అదే ప్రసంగంలో పెద్ద నోట్ల రద్దుపై ఏ స్థాయిలో సంప్రదింపులు జరగలేదని, పెద్ద నోట్ల రద్దు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించాయన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని ధ్రువపరుస్తున్నాయి.

## భారత ఫెడరలిజం..రాజ్యాంగం

భారతదేశానికి గల భిన్నత్వం దృష్ట్యా ఫెడరల్ రాజ్యాంగం అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. రాజ్యాంగంలో ఫెడరల్ అనే పదం ప్రత్యక్షంగా ఉపయోగించకపోయినప్పటికి, రాజ్యాంగంలోని ఒకటవ నిబంధనలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే వాక్యాన్ని ఉపయోగించారు. అనగా కేంద్రం, రాష్ట్రాలు రెండూ బలంగా వుండాలని భావించారు. ప్రఖ్యాత రాజనీతి శాస్త్రవేత్త ఎ.వి. డైసీ ఫెడరలిజానికి నాలుగు లక్షణాలు ప్రతిపాదించాడు. అవి కేంద్ర-రాష్ట్రాల మధ్య అధికార విభజన, లిఖిత రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ద్విసభా విధానం. ఈ నాలుగు లక్షణాలు భారత రాజ్యాంగంలో వున్నాయి. రాజ్యాంగం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. కేంద్ర జాబితాలో 97 అంశాలు, రాష్ట్ర జాబితాలో 66 అంశాలు, ఉమ్మడి జాబితాలో 47 అంశాలు వుంచారు. సాధారణ సమయాలలో భారత రాజ్యాంగం ఫెడరల్ రాజ్యాంగంగా వుంటుందని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నాడు.

## రాష్ట్రాల హక్కులపై దాడి

గత పదేళ్లుగా రాష్ట్రాల హక్కులు, ఆర్థిక వనరులపై తీవ్రమైన దాడి జరుగుతున్నది. రాష్ట్రాలతో సంప్రదించకుండానే చేపట్టిన పెద్ద నోట్ల రద్దు చర్య వలన ఆర్థిక వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. వేలాది చిన్న పరిశ్రమలు మూతబడటమేకాక, లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి కోల్పోయారు. రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన జి.యస్.టి వలన రాష్ట్రాలు ఆర్థిక వనరులు నష్టపోయాయి. రాష్ట్రాలు సుమారు రూ.3 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.30 వేల కోట్లు జి.యస్.టి వలన నష్టపోయాయని ఆర్థికవేత్తలు అంచనా వేశారు.మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 వ్యవసాయ చట్టాలు రాజ్యాంగానికి, సమాఖ్యకు పూర్తి విరుద్ధం. వ్యవసాయం రాష్ట్ర జాబితాలో ఉండగా, కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించకుండానే పార్లమెంట్‌లో వ్యవసాయ చట్టాలు చేసింది. వీటికి వ్యతిరేకంగా లక్షలాది మంది రైతులు 400 రోజులపాటు ఢిల్లీలో ఆందోళన చేశారు. సుమారు 700 మందికి పైగా రైతులు ఈ ఆందోళన సందర్భంగా మరణించారు. చివరకు మోడీ ప్రభుత్వం రైతు ఉద్యమానికి తల వంచి చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. 2020లో కేంద్రం ఆమోదించిన నూతన 'జాతీయ విద్యావిధానం-2020' కూడా ఫెడరలిజానికి విరుద్ధమే. విద్య ఉమ్మడి జాబితాలో వుండగా, కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించకుండానే 'ఎన్ఇపి-2020' ప్రకటించింది. కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలు ఎన్ఇపి-2020 అమలు జరపమని స్పష్టంగా ప్రకటించాయి. ఆర్థిక వనరుల పంపిణీకి 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటామని కేంద్రం ప్రకటించడం కూడా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు భావిస్తున్నారు.

## కేంద్ర ఏజెంట్లుగా గవర్నర్లు

గవర్నర్లు కేంద్ర-రాష్ట్రాల మధ్య సంధానకర్తలుగా వ్యవహరించాలని రాజ్యాంగం భావించింది. కానీ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నియమించిన గవర్నర్లు బిజెపి యేతర పార్టీల పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతూ, కేంద్ర ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్ మొదలగు రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహార శైలి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నది. కేరళ శాసనసభ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపితే, రాష్ట్రపతి కూడా ఆమోదించకపోవటంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కేరళ, తమిళనాడు అసెంబ్లీ సమావేశాలలో గవర్నర్లు తమ ప్రసంగాన్ని చదవకుండానే పోడియం దిగిపోవటం తీవ్ర అభ్యంతరకరమైన విషయం. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సిఫార్సు చేసిన ఒక మంత్రి చేత ప్రమాణ స్వీకారం చేయించటానికి గవర్నర్ అంగీకరించలేదు. సుప్రీంకోర్టు ఆదేశించిన తరువాత ప్రమాణ స్వీకారం చేయించారు. మహారాష్ట్రలో శివసేన పార్టీ చీలినప్పుడు, గవర్నర్ చీలిక వర్గంవైపు పక్షపాత ధోరణి ప్రదర్శించి సహాయం చేశారు. గవర్నర్ల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టటం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం.

# బంగారం భగ్గుమంటోంది..



**న్యూఢిల్లీ :**

దేశంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. వరుసగా పెరుగుతూ ఆల్‌టైం గరిష్ట స్థాయిలను నమోదు చేస్తోంది. గుడ్‌రిటర్న్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.600 పెరిగి రూ.70,620కి చేరింది. 22 క్యారెట్లపై రూ.500 ఎగిసి రూ.64,750 వద్ద నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.82,000గా పలికింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.70,470గా, 22 క్యారెట్ల ధర రూ.64,600గా నమోదయ్యింది.

# బ్లూస్టార్ నుంచి కొత్త డీప్ ఫ్రీజర్ల శ్రేణీ

**హైదరాబాద్ :**

ప్రముఖ ఎసి ఉత్పత్తుల కంపెనీ బ్లూస్టార్ వివిధ వర్గాల అవసరాలను తీర్చేలా విద్యుత్ ఆదా చేసే సరికొత్త డీప్ ఫ్రీజర్ల శ్రేణీని విడుదల చేసింది. 60 నుంచి 600 లీటర్ల సామర్థ్యం గల వివిధ మోడళ్లను గురువారం హైదరాబాద్‌లో బ్లూస్టార్ ఎండి బి త్యాగరాజన్ ఆవిష్కరించారు. వీటి ధరలు రూ.16వేల నుంచి ప్రారంభమవుతాయన్నారు. అహ్మాదాబాద్, వాడా ప్లాంట్లలో లేటెస్ట్ ఆటోమేషన్ టెక్నలాజీతో వీటిని తయారు చేశామన్నారు. రాబోయే రోజుల్లో వాణిజ్య రిఫ్రిజరేషన్, కోల్డ్ చెయిన్ సొల్యూషన్స్ భారీగా వృద్ధి చెందనున్నాయన్నారు.




# రూ.కోటి పైన ఇళ్లకే డిమాండ్

## 40 శాతం అమ్మకాలు వాటివే
## ప్రధాన నగరాల్లో తీరు
## టాప్3లో హైదరాబాద్
## నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్

**హైదరాబాద్ :**

దేశంలో నివాస అమ్మకాల్లో కొత్త ట్రెండ్ మొదలయ్యింది. రూ.కోటి పైబడిన ఇళ్లకు అనుహ్యంగా డిమాండ్ పెరిగింది. ప్రస్తుత ఏడాది మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో దేశంలోని బెంగళూరు, ఎన్‌సిఆర్, హైదరాబాద్, ముంబయి, పూణె, చెన్నరు, అహ్మాదాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది పలు ప్రధాన నగరాల్లోని అమ్మకాలు, కొనుగోళ్లను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ విశ్లేషణ చేసింది. గత మూడు నెలల్లో జరిగిన మొత్తం గృహాల అమ్మకాల్లో రూ.1 కోటి పైగా విలువ చేసినవే 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ మూడో స్థానంలో నిలిచింది. కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన ఇళ్ల అమ్మకాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు దేశంలో రూ.50 లక్షల్లోపు నివాస అమ్మకాలు తగ్గాయి. మరోవైపు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 5 శాతం తగ్గి 28,424 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది 38 శాతంగా ఉన్న వీటి అమ్మకాలు 33 శాతానికి తగ్గాయి.

రూ.కోటికి పైగా ధర కలిగిన ఇళ్ల అమ్మకాలు 2023 తొలి త్రైమాసికం (క్యూ1)లో 29 శాతం, క్యూ2లో 31 శాతం, క్యూ3లో 35 శాతం, క్యూ4లో 39 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. 2024 మార్చి త్రైమాసికంలో దేశంలోని ఆయా ప్రధాన నగరాల్లో మొత్తంగా 9 శాతం వృద్ధితో 86,345 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో 79,126 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో రెండో సారి అత్యధిక అమ్మకాలు చోటు చేసుకున్నాయి. మొత్తం విక్రయాల్లో కోటికి పైగా ధర కలిగిన 34,895 నివాసాలు అమ్ముడయ్యాయని.. సంఖ్యాపరంగా గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 51 శాతం పెరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బాలాజీ తెలిపారు. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో నివాసాలు, ఆఫీసు స్పేస్ అమ్మకాల్లో కీలక వృద్ధి చోటు చేసుకుందన్నారు. హైదరాబాద్ నివాస అమ్మకాలు 15 శాతం పెరిగి 9,550 యూనిట్లుగా నమోదయ్యాయి. 2023 ఇదే మార్చి త్రైమాసికంలో 8,300 యూనిట్ల విక్రయాలు జరిగాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**బిజినెస్..**

# బంధన్ ఎంఎఫ్ నుంచి ఇన్నోవేషన్ ఫండ్

Bandhan Mutual Fund

**హైదరాబాద్ :**

బంధన్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు బంధన్ మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది. ఈ కొత్త ఫండ్ ఆఫర్ ఏప్రిల్ 10న ప్రారంభమై 2024 ఏప్రిల్ 24న ముగియనుందని తెలిపింది. లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌లు, పెట్టుబడి సలహాదారులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ద్వారా నేరుగా ఇందులో పెట్టుబడులు పెట్టొచ్చని బంధన్ ఎఎంసి సిఇఒ విశాల్ కపూర్ తెలిపారు. ఈ నిధులను అభివృద్ధి పథంలో ఉన్న కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టనున్నామని పేర్కొన్నారు.

# నెల్లూరుకు విస్తరించిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

**బిజినెస్ బ్యూరో :**

ప్రముఖ బిల్డింగ్ మెటీరియల్స్ తయారీ సంస్థ అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఎఇఎల్) తన కార్యకలాపాలను నెల్లూరుకు విస్తరించినట్లు ప్రకటించింది. ఇక్కడ తమ, ఇంటీరియర్ డిజైన్‌లకు టైల్స్ ప్రపంచంలోని సరికొత్త పోకడలు, ఆవిష్కరణలను అన్వేషించడానికి అనుకూలమైన కేంద్రంగా సేవలను అందించనున్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా తమకు 700 విటెరో సెలెక్ట్ షోరూంల నెట్‌వర్క్ ఉన్నటు ఎఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ రెడ్డి తెలిపారు. ఈ కొత్త షోరూం ప్రారంభం, అసాధారణమైన నాణ్యత, వినూత్న ఉత్పత్తులను వినియోగదారులకు అందించనుందన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి అక్షిత ప్రతినిధి

రాయపర్తి మండల కేంద్ర%శీ%లో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డా,బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో శు క్రవారం రోజు ఆ మహనీయుని విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జటోత్ హమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటిరవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మాచర్ల ప్రభాకర్, కోతి వీరన్న, గబ్బెట బాబూ, సోడేపు శ్రీనివాస్, ఉస్మాన్, నర్సింహమూర్తి,కళ్యాణ్ గౌడ్, పీరని ప్రవీణ్, సమ్మయ్య,కిషన్ పీరని రాజబాబు, ఎండీ చోటా ,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్థతో సంక్షోభంలో వ్యవసాయరంగం

పంటలకు నీరందించడంలో కొరవడిన ముందుచూపు

మేము సస్యశ్యామలం చేసిన రాష్ట్రం ఆగమైంది

నాలుగు నెలల్లోనే పాలన అస్తవ్యస్థం

ఇంతకాలం కొత్త ప్రభుత్వం అని ఆగాం

మీ వీపులు విమానం మోగించేందుకు సిద్దంగా ప్రజలు

రైతుబంధు, రుణమాఫీ, దళితబంధు, తులం బంగారం ఏమయ్యాయి

రాజన్న సిరిసిల్ల,అక్షిత ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు. నాలుగైదు నెలల్లోనే కరీంనగర్ ఏడారి అయ్యిందని అన్నారు. దళితబంధు, రైతు రుణమాఫీ, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం వంటి హామీలను నెరవేర్చనందుకు వీరంతా కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం అంటున్న వీరికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'పొలంబాట'లో భాగంగా శుక్రవారం నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. సాగునీరందక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. అన్నదాతలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజ్యంలో ఉన్నది అసమర్థులు, చవట దద్దమ్మలని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులను అగమాగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి లేదు.. మన్ను లక్ష్మి లేదు అంతా మోసమని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం తప్పిదాల వల్ల 209 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన రైతులకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పండిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇక నీ డ్రామాలు నడవవని హెచ్చరించారు. కేఆర్ఎంబీ అధికారులు ఏమైనా తమకు బాసులా అని ప్రశ్నించారు. 'ముఖ్యమంత్రి నేనా.. నువ్వా.. నేను వెళ్లగానే..మోటార్లు ఆన్ చేశారు' అని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. డిసెంబర్ 9వ తేదీన మాఫీపై చేసిన సంతకం ఏమైందని నిలదీశారు. కరీంనగర్‌లో మేం జలధారలు సృష్టించి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించామని.. ఇప్పుడు కేవలం నాలుగైదు నెలల్లోనే ఆ జలధారలు ఎందుకు ఎడారులుగా మారినయని కేసీఆర్ ప్రశ్నించారు.అంతకు ముందు ఆయన బాబూజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. కాళేశ్వరం పూర్తయినందున ఈ జిల్లాలో ఇక నీళ్లకు డోకా ఉండదు, జిల్లాలో నాలుగు సజీవ జలధారలు అమృత ధారలుగా ఉంటయి, నిరంతరం ఈ జిల్లాను కాపాడుతయని చెప్పిన. ఆ సజీవ జలధారలను మేం సృష్టించినం. జిల్లా ప్రజలు వాటి ఫలితాలను అనుభవించిండ్రు' అని కేసీఆర్ తెలిపారు.గోదావరి మీద నర్మించిన బ్యారేజీలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తికావడం, ఎస్సారెస్పీకి నీళ్లు తక్కువైతే కాళేశ్వరం నుంచి నింపుకునే విధంగా పునరుజ్జీవం రావడంతో గోదావరి నది 200 కిలోమీటర్లపాటు నిండు జలాలతో ఉండేది. గత ఐదారేళ్లు ప్రజలు వాటిని ఎలా అనుభవించిండ్రో యావత్ ప్రజానీకానికి తెలుసు' అని కేసీఆర్ అన్నారు. 'ఇన్ని జలధారలు సృష్టించి, నాలుగైదేండ్లు చక్కటి ఫలితాలు లభించి, లక్షల టన్నుల ధాన్యం పండించి, ఎంత కావాలంటే అంత తాగునీరు అనుభవించిన కరీంనగర్

ప్రజలు నాలుగైదు నెలల్లోనే ఏం జరుగుతున్నదో చూస్తున్నరు. ఈ జలధారలు ఎడారులుగా మారిపోయినయ్. నిండు జలాలతో కళకళలాడిన రాష్ట్రంలో ఎందుకు ఈ పరిస్థితులు వచ్చినయ్..? ప్రస్తుతం ప్రభుత్వం తెలివి తక్కువ, అసమర్థ, అవివేక, చవట విధానాలవల్ల, అర్భకత్వం వల్ల ఈ దరిద్రం వచ్చింది. 2014కు ముందు తెలంగాణలో ఏ గోస ఏ ఏడుపు ఏ బాధ, ఏ మంచి నీళ్ల ట్యాంకర్‌లు, ఏ బిందెల కొట్లాటలు, ఏ కాలిపోయిన మోటర్లు కనబడుతుండెనో ఇప్పుడు అదే పరిస్థితి కనబడుతున్నది' అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో లత్కోర్‌లు రాజ్యం ఏలుతున్నారని ధ్వజమెత్తారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువేనని అన్నారు. 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కేసీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను తన ప్రభుత్వంలో జైల్లో పెట్టాలనుకుంటే పెట్టేవాళ్లమని హెచ్చరించారు. మిడ్ మానేరు కట్ట కొట్టుకుపోవడానికి కోమటిరెడ్డి కంపెనీయే కారణం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ ఆ మంత్రి అడ్డం పొడవు మాట్లాడుతున్నారని కేసీఆర్ విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేసీఆర్ మండిపడ్డారు. రైతులు బ్యాంకులకు ఉరుకుండ్రి.. డిసెంబర్ 9 నాడు సంతకం చేస్తా.. 2 లక్షల రుణమాఫీ చేస్తా.. అని రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేసీఆర్ గుర్తు చేశారు. ఆ హామీ ఎక్కడికిపోయిందని.. డిసెంబర్ 9న వెళ్లి ఎన్ని రోజులు అయ్యిందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుందని.. ఇంకా దాని మీద ఊసే లేనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.మీ పాగల్ పని వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయమే సంక్షోభానికి గురయ్యే పరిస్థితి వచ్చిందని.. అయినా కూడా రైతు రుణమాఫీ మీద ఉలుకు పలుకు లేదని మండిపడ్డారు. వర్షాకాలం వడ్లు వస్తే దానికి బోనస్ ఇవ్వలేదు. క్వింటాల్‌కు 500 ఇస్తామని చెప్పి ఇయ్యలే. ఇవాళ కొనుగోలు కేంద్రాలు పెట్టినమని చెప్పిండ్రు.. కానీ బోనస్ ఇస్తారా? లేదా? అనేదాని మీద ఉలుకులేదు.. పలుకు లేదు. ఇవ్వకపోతే మిమ్మల్ని వెంటాడుతాం అని హెచ్చరించారు. ఇదే రిఫరెండం అనుకుని ఓటేయమని మీరే చెప్పిండ్రు కదా.. మీ సంగతేంటో ప్రజలు చూపిస్తారు. బోనస్ ఇవ్వకపోతే.. బోగస్ అని మీకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతారు. కర్రు కాల్చి వాత పెడతరు.' అని కేసీఆర్ హెచ్చరించారు. బోనస్‌కు ఎలక్షన్ కోడ్ అడ్డురాదని చెప్పారు. రైతులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మీకి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పిండ్రు.. మార్కెట్‌లో ముఖ్యమంత్రికి, మంత్రులకు తులం బంగారం కొందామంటే దొరకట్లేదా? అని ప్రశ్నించారు. గొర్రెల యూనిట్లు ఇస్తారనే ఆశతో యాదవ సోదరులు వందల కోట్లు కట్టి ఉన్నారు.. కానీ గొర్రెల యూనిట్లు బంద్ చేసిండ్రు. దానిపై మిమ్మల్ని శిక్షించేందుకు యాదవ సోదరులు రెడీగా ఉన్నారని కేసీఆర్ అన్నారు. 'మేం 1.30 లక్షల మందికి దళితబంధు మంజూరు చేశాం. మేం 10 లక్షలు ఇచ్చేవాళ్లం.. మీరు 12 లక్షలు ఇస్తామని అన్నారు. దాని మీద కూడా ఉలుకులేదు పలుకు లేదు. మేం రిలీజ్ చేసిన డబ్బు కూడా ఫ్రీజ్ చేశారు. అని పేర్కొన్నారు. ఇటువంటి మొద్దు నిద్రపోయే సర్కార్‌కు బరతలు పెట్టుకుని వాయించుడే కరెక్ట్ అని దళిత సోదరులకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలకు వచ్చే వీళ్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. అన్న వస్త్రాం ఇస్తారని వెళ్తే.. ఉన్న వస్త్రం ఉడుచుకుపోయిందన్నట్టుగా రాష్ట్రంలో పరిస్థితి మారిందన్నారు. 12 లక్షలు ఇస్తారని మీకు ఓటేస్తే.. పాత 10 లక్షలు మంజూరు చేసుడు లేదు.. కొత్త దానిపై ఊసే లేదని మండిపడ్డారు. దళిత పులులు ఎక్కడికక్కడ గర్జించాలి.. కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పింఛన్లు ఉన్నాయి. మేం 2 వేలు ఇస్తే.. మీరు నాలుగు వేలు ఇస్తామని మాట ఇచ్చిండ్రు. అంటే ఇంట్లో ముసలమ్మ ముసలయ్య ఉంటే ఇద్దరికీ ఇస్తామని చెప్పిండ్రు.

వాళ్లు ఇంకో 30 లక్షల మంది ఉన్నారు. అంటే మీరు ఎంతమందికి ఎగనామం పెట్టిండ్రు. ఒక నెల అయితే 2వేల పింఛన్లు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు వేలు లేవు.. మన్ను లేవు.. ఇంకా సిగ్గులేకుండా మీ పాలనను రిఫరెండం అని చెబుతారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గలీజ్‌గా మాట్లాడుతున్నాడరని కేసీఆర్ మండి పడ్డారు. ఓ ముఖ్యమంత్రి స్థాయిలో వంద రోజుల్లో 200 మంది రైతులు చనిపోయారని నేను చెబితే.. 48గంటల్లో వివరాలు ఇవ్వండి.. నష్టపరిహారం ఇస్తామన్నారు. కానీ, మేం నాలుగు గంటల్లోనే లిస్ట్‌ను సీఎస్‌కు పంపినం. 209 మంది జాబితా పంపినం. దాని తర్వాత ఐదు, పది జరిగినయ్. ఇప్పటి వరకు ఉలుకూ లేదు పలుకూ లేదు. మీ అసమర్థత వల్ల చనిపోయారు కాబట్టి.. తలా రూ.25లక్షల వెంటనే రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించి.. పరామర్శించాలి. మీకు ఉసురు, పాపం తగులుతుంది. మిమ్మల్ని వదిలిపెట్టమని చెబుతున్నా. పంట కోసం పెట్టుబడి పోయింది. వస్తదనుకున్న పంట పోయింది' అన్నారు. తప్పించుకుందా మనుకుంటే.. మీ వీపులు విమానం మోత మోగిస్తరు ప్రజలు. మిమ్మల్ని వదిలిపెట్టరు. మీ డ్రామాలు వడవవు. మొన్న సూర్యాపేటలో చెప్పిన. నాలుగు మాసాల వరకు నోరు తెరువలేదు. టైమ్ ఇవ్వాలి కొత్త ప్రభుత్వానికి అని మాట్లాడలేదు. వాళ్లు ఎన్ని పిచ్చిపిచ్చి ఆరోపణలు.. పీఆర్ స్టంట్స్.. తొత్తులుగా ఉన్న మీడియాతో అడ్డగోలుగా వార్తలు రాయించి.. ఏం చెప్పినా మేం మాట్లాడలేదు. గంభీరంగా ఉన్నాం. పరిస్థితిని గమనించుకుంటూ ఉన్నాం. మంచిచెడ్డ ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఉన్నాం. మేం చెప్పేది ఎండిపోయిన పంటల గురించి. వట్టిగా తమాషకు చెప్పడం లేదు. రైతులే ఫొటోలు ఇచ్చారు. పంటలు భయంకరంగా ఎండిపోయాయి. నేను సూర్యాపేట జిల్లాకు వెళ్తే. అక్కడ జిల్లాకు నీళ్లు కాల్వల్లోకి నీరు వచ్చాయి. తెల్లారే ఫోన్లు వచ్చాయి. మీ బస్‌పోంగనే నీళ్లు వాపస్ పోయినయని. సాగర్‌లో డెడ్‌స్టోరీ మీద 14 టీఎంసీలు ఉన్నయ్. ఎందుకు వాడుతలేరు ? మొత్తం కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరం పంపులు ఆన్ చేసి వరద కాలువలోకి నీళ్లు వదులుతరు' అన్నారు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నడు. కేసీఆర్ గారు ముందే చెప్పచ్చుగదా నీళ్లు వదలాలని.. ముఖ్యమంత్రివి నువ్వా? నేనా? నీ ఇంజినీర్లు ఏం చేస్తున్నరు నీ డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుంది... ఎందుకు వేల ఎకరాల్లో పంటలు ఎండపెట్టారు ? నాగార్జున సాగర్ కాలువ కొద్దిరోజుల ద్వారా కొద్దిరోజుల ముందు ఇచ్చి ఉంటే.. వేల ఎకరాలు ఒక తడికోసం ఎదురుచూసే పంట బతికేది. వరద కాలువ కింద కూడా 20 రోజుల కిందట వదిలి ఉంటే.. ప్రతి గ్రామంలో వందల ఎకరాల్లో పంట దక్కేది. ఈ పరిస్థితి సమయానికి నీళ్లు వదలక.. ఉన్న వనరులు, వసతులు తెలివితో వాడుకోక.. క్వాలిటీ కరెంటు అందించక.. రైతుబంధు సమయానికి ఇవ్వక.. ప్రజలను వెర్రితిర్రి మాటలతో ప్రజలను గందరగోళానికి గురి చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో వినోద్ కుమార్, గంగుల కమలాకర్, కెటిఆర్, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జన జాతరకు జన సమీకరణ

జన జాతర సభకు భారీ జన సమీకరణకు కాంగ్రెస్ సంసిద్ధమైంది. తుక్కుగూడలో జరుగనున్న కాంగ్రెస్ సభను ప్రతిష్టాత్మకంగా భావించి భారీ జన సమీకరణకు కాంగ్రెస్ శ్రేణులు ఊవిళ్లురుతుండ్రు. సభకు కాంగ్రెస్ అతిరథ మహారథులు హాజరు కానున్నారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి దిగ్గజ నేత, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. ఈ సభలోనే కాంగ్రెస్ న్యాయ్ మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారు.రైతులు,మహిళలు, యువతను ఆకర్షించే విధంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేసి బిజేపి అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టనున్నారు.

హైదరాబాద్, ,అక్షిత ప్రతినిధి:

అసెంబ్లీ ఎన్నికల సమరాన్ని ఏ వేదిక నుంచి ప్రారంభించిందో.. అదే వేదిక నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. బిఆర్ఎస్, బిజెపిలను తుంగలో తొక్కి తమ ప్రాబల్యం చాటుకోవడంతో పాటు, అత్యధిక పార్లమెంట్ సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. వివిధ పథకాలతో ఇప్పటికే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కాంగ్రెస్ శనివారం నాటి తుక్కుగూడ సభతో చరిత్ర సృష్టించాలని చూస్తోంది. జనజాతర సభ మోత మోగిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు ధంకాబజాయించి చెబుతున్నారు. సభను విజయవంతం చేసేందుకు సిఎంతో సహా మంత్రులంతా రోజూ సందరి÷–శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం జరిగే సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే, వేణుగోపాల్ తదితరులు హాజరు కాబోతున్నారు. పార్టీ మేనిఫెస్టోను ఇక్కడే విడుదల చేయబోతున్నారు. మరోవైపు తుక్కుగూడను సెంటిమెంట్‌గా భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నుంచే ఎన్నికల సమరాన్ని ప్రారంభించి విజయం సాధించడంతో.. ఇప్పుడు ఈ జనజాతర సభతో చరిత్ర సృష్టించాలని అనుకుటున్నారు. మరోవైపు తుక్కుగూడ సభ తర్వాత కాంగ్రెస్ మరింత దూకుడుగా ముందుకెళ్తుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. టిక్కెట్ల కేటాయింపులో కొంత జాప్యం, ఒడిదుడుకులు, పోటీ చేసే అభ్యర్థులు లేకుండా పోవడం వంటి సమస్యలు ఉన్నా సత్తా చాటాలని సిఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. పిసిసి చీఫ్‌గా, తెలంగా సిఎంగా ఆయనకు ఇది తొలి పరీక్షగా చెప్పుకోవాలి. మొత్తంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఈ మేరకు ఏప్రిల్ 6వ తేదీ శనివారం నాడు హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో జనజాతర పేరుతో భారీ బహిరంగ నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సభకి



అగ్రనేతలు హాజరకానుండటంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జనజాతర బహిరంగ సభ జరగనుంది. వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించడానికి ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. కనీసం పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే సభ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎంత పెద్ద మొత్తంలో ప్రజలు తరలివచ్చినా ఎటువంటి లోటుపాట్లు జరగొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేనిఫెస్టో విడుదలతో పాటు దేశం మొత్తం జనజాతర సభ వైపు చూసేలా ఉంటుందన్నారు.



## నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ మండల అధ్యక్షులు



**చేర్యాల,ఏప్రిల్ 5 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన శుక్రవారం చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు. వారిలో చేర్యాల మండల అధ్యక్షులుగా కొమ్ము రవి, మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, దూల్మిట మండల అధ్యక్షులు కోలా సాయిలు మరియు చేర్యాల పట్టణ అధ్యక్షులుగా మంచాల చిరంజీవులు నియమితులైనారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ మమ్మల్ని గుర్తించి, మండల బాధ్యతలను అప్పగించినందున కొమ్మూరి ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు....



**జనగామ, అక్షత ప్రతినిధి:**

విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ వినాయకరావు దేశ్పాండే హాజరై, మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ హిందుత్వంలోనే పుట్టి జీవించి మరణించారు. వారు దేశ ఉప ప్రధానిగా చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసిత జనగామ జిల్లా ప్రముఖ గుజ్జుల కుమారస్వామి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్, తోట భాను, ప్రాంత కార్యదర్శి పండరినాథ్, సమరసత ప్రముఖ ధనుంజయ్, జిల్లా నాయకులు రంగ నరసింహ రావు, గోనెల రమేష్, గునిగంటి రామకృష్ణ, సదానంద, చారి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపు గుండాలకు అన్ని ఏర్పాటు




**చేర్యాల/ కొమురవెల్లి ఏప్రిల్ 5 అక్షిత ప్రతినిధి:**

కొమురవెల్లి అగ్నిగుండాల సందర్భంగా తోట బావి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ ఈవో బాలాజీ మరియు ఎస్ఐ నాగరాజు, డిఈ రాజేశ్వర్, ఏఈ సతీష్, ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ వచ్చే భక్తులకు క్యూలైన్లో త్రాగునీరు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చైతన్య పురి, అక్షిత ప్రతినిధి :**

భారతదేశ మాజీ ఉప ప్రధాని దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ మాదిగ దండోరా గౌరవ అధ్యక్షులు రుద్రాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో తన అనుచరులు పెద్ద ఎత్తున జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్, దేవన్ సతీష్ మాదిగ చింత స్వామి మాదిగ, బొడ్డు వెంకటేశం, యాదయ్య, వంటపాక విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రాం ఆశయ సాధనకు కృషి..ఎంపిపి పుట్టల సునీత కృపయ్య



**వేములపల్లి అక్షితప్రతినిధి :**

మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో శుక్రవారం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎంపిపి పుట్టల సునీత కృపయ్య జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి ని వాళ్ళర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.దళితులను చైతన్య పరిచి బడుగుల అభివృద్ధికి పాటుపడిన ఆయన ఆశయాల సాధనకు పాటు పడాలని సూచించారు.

## సత్యవేద ఫౌండషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం ప్రారంభోచ్చవంలో జగదీశ్వర్ గౌడ్.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని రాయాలోక్స్ ఫర్నిచర్ ఎదురుగా సత్యవేద ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది, ఈకార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన ఏకాంత్ గౌడ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు. ...

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, దళిత రత్న అయిత మల్లేష్ బాబు జగ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతియోద్యమంలో పాల్గొన్న బాబుజీ రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సేవలందించారని స్వాతంత్ర్యంనంతరం తొలి ప్రధానమంత్రి జవలాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబుజీ రెండు దపాలుగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలందించారని మంత్రి తెలిపారు .దేశవ్యాప్తంగా కరువు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారని ,రైల్వే జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబుజీ తనదైన ముద్ర వేసుకొని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు బాబుజీ పోరాడారని దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డాడని మంత్రి పేర్కొన్నారు. బాబుజీ స్ఫూర్తితో ప్రజా పాలనలో కొనసాగిస్తున్నామన్నామని ఆయన ఆశయ సాధనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్రావు,నాయకులు మాచర్ల ప్రభాకర్, అయిత రామచందర్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహమూర్తి, గబ్బెట బాబు మచ్చ సత్యం, అయిత కుమార్, కోతి వీరన్న సోడపు శ్రీనివాస్, గారె కర్ణాకర్, యూత్ నాయకులు కోతి కళ్యాణ్ పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తుక్కుగూడజన జాతర సభను విజయవంతం చేయాలి

### జిల్లా కాంగ్రెస్అధ్యక్షుడు పైడాకుల అశోక్



**ములుగు, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే జన జాతర సభకు అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కోరారు. శుక్రవారంరాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రములో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన జాతర సభకు ములుగు జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన జాతర సభను విజయవంతం చేయాలని కోరారు. దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి నరేంద్ర మోదీ పదేళ్ల పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డ, శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని పార్టి నిర్ణయించిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బానోత్ రవి చందర్, వంగ రవి యాదవ్, ఎండీ చాంద్ పాషా, నల్లెల భరత్ కుమార్, జయపాల్ రెడ్డి, పెల్లి కుమార్ గౌడ్,కునురి అశోక్ గౌడ్, మామిడి శెట్టి కోటి, మట్టేవాడ తిరుపతి, కుక్కల నాగరాజు, ఓరు గంటి అనీల్, అర్షం రఘు, బండి మధుతో తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక... ఇఫ్తార్

### మిర్యాలగూడలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు జుమతుల్ విదా శుక్రవారం సాయంత్రంమిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం లో గలమస్జిద్ – ఎ – అరాఫత్ (చిన్న మస్జిద్)లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్కుందూరు జై వీర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు సీఎల్పీ నేత జానారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనాయత్ ఖాన్, మహబూబ్ అలీ, చిరుమరి కృష్ణయ్య, పైడిమరి నరసింహారావు, పగిడి రామలింగయ్య యాదవ్, కౌన్సిలర్లు జానీ, దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆరిఫ్ కాంగ్రెస్ నాయకుడు మోయిజ్, మత పెద్దలు, మస్జిద్ కమిటీ, పట్టణ చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు హాఫీజ్ యుద్దిన్ పాష, కార్యదర్శి మహబూబ్ అలీ బాబా హజ్ సోసైటీ మిర్యాలగూడ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఎండి ఆర్షద్ ఖాన్ మత పెద్ద మౌలానా వలీ ఉల్లా, నాజీమ్, పొదిలే శ్రీనివాస్, అర్జున్, మెరుగు శ్రీనివాస్, సజ్జల రవీందర్ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై గౌస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఇమ్రాన్, 36వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ అబ్దుల్లా, జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గౌస్, చాంద్ పాష చలపతిరావు, అలీమ్, పాల్గొన్నారు.


7
హైదరాబాద్
శనివారం, 6
ఏప్రిల్ 2024
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ట్రోల్స్‌ని పట్టించుకోను


రష్మిక ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుందికానీ.. నిజానికి తను చాలా సీరియస్. స్పందిచాల్సి వచ్చినప్పుడు ఘాటుగా స్పందించడం రష్మిక స్టయిల్. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తాను నటించిన 'యానిమల్' సినిమా ఏ స్థాయి హిట్టో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అలాగే ఈ సినిమాపై వచ్చినంత ట్రోల్స్ కూడా ఈ మధ్య ఏ సినిమాకూ రాలేదు. కొందరైతే బహిరంగ విమర్శలకే దిగారు. ఈ క్రమంలోనే రష్మికపై కూడా పలు విమర్శలొచ్చాయి.ముఖ్యంగా రణ్‌బీర్‌కపూర్‌తో తను నటించిన కార్వా చౌత్ సన్నివేశం బాగా ట్రోల్‌కి గురైంది. ఆ సీన్‌లో రష్మిక నటన అసంపూర్ణంగా ఉందనీ, డైలాగ్ కూడా అర్థంకాలేదని పలువురు ట్రోల్ చేశారు.





# స్వయంభూ మానసహారిణి

హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'స్వయంభూ'. ఇందులో నిఖిల్ యుద్ధవీరుడిగా నటిస్తున్నాడు. ఇది ఆయన 20వ సినిమా కావడం విశేషం. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్తమీనన్ ఒక కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆమె తన పాత్ర కోసం శిక్షణ కూడా తీసుకుంది. అలాగే, ఇందులో మరో కథానాయికగా నటిస్తున్న నభా నటేష్‌కు ఈ సినిమా షూటింగ్‌లోనే చేతికి గాయం కాగా, అది నయం కావడంతో ఆమె మళ్లీ షూటింగ్‌లో జాయిన్ అయ్యింది.గురువారం మేకర్స్ ఈ సినిమాలోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. గాయం నుంచి కోలుకొని టీంలో చేరినట్టు వీడియోలో ప్రజెంట్ చేశారు. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో నభా యువరాణిలా కనిపిస్తున్నది. చీరలో, నగలతో అత్యంత మనోహరంగా కనిపిస్తున్నది నభానటేష్. ఇందులో నభాది శక్తిమంతమైన పాత్ర అని లుక్ చెప్పకనే చెబుతున్నది. అత్యంత భారీ బడ్జెట్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మాటలు: వాసుదేవ్ మునెప్పగారి, సంగీతం: రవి బస్రూర్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాణం: పిక్సెల్ స్టూడియోస్.



# తండేల్ పోరాటాలు

నిర్మాణంలో ఉండగానే భారీ అంచనాలున్న సినిమా 'తండేల్'. గీతా ఆర్ట్స్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడన్న విషయం తెలిసిందే. 'లవ్‌స్టోరీ' తర్వాత నాగచైతన్య, సాయిపల్లవి కలిసి నటిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి.



# నాన్నకోసం ప్రయాణం..

అమరేశ్, ప్రార్థన సందీప్ జంటగా నటించిన చిత్రం 'సత్య'. వాలీ మోహన్‌దాస్ దర్శకుడు. ఫొటో జర్నలిస్ట్ శివ మల్లాల శివమ్ మీడియా పేరుతో చిత్రనిర్మాణ సంస్థను స్థాపించి తొలి ప్రయత్నంగా ఈ చిత్రాన్ని తెలుగుప్రేక్షకులకు అందిస్తున్నారు. త్వరలో సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా గురువారం హైదరాబాద్‌లో ఈ చిత్రం టీజర్‌ని, పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్మాత శివ మల్లాల మాట్లాడుతూ 'అందరు పిల్లలూ నాన్న మనకేం ఇచ్చాడు అని ఆలోచిస్తారు. కానీ నా సినిమాలో హీరో మాత్రం తను నాన్నకి ఏవన్నా ఇవ్వాలని కోరుకుంటాడు. నాన్నకోసం ప్రయాణం మొదలుపెడతాడు. ఈ సినిమాను చాలామంది నిర్మాతలు తెలుగులో విడుదల చేయడానికి ప్రయత్నించినా, సతీశ్‌గారు నాకిచ్చిన మాటకు కట్టుబడి నన్ను నమ్మి నాకు ఈ సినిమా ఇచ్చారు.

# మళ్లీ గ్లామర్ డోస్ పెంచిన హంసా నందిని

# ఇద్దరు మంత్రుల అసమర్థతతోనే సాగు, తాగుకు ఇక్కట్లు

## సాగర్ నీటితో చెరువులు నింపాలి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల అసమర్థత, నిర్లక్ష్యం వల్ల నేడు జిల్లాలో అదేవిదంగా రాష్ట్రంలో తాగు, సాగు నీటి కోసం అల్లాడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రైతులు, ప్రజలకు తీవ్ర సమస్యలైన సాగు గురించి, తాగు నీటి గురించి సోయ లేదని విమర్శించారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు, కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద లక్షలాది ఎకరాలు వివిధ పంటలు ఎండి పోయిన తర్వాత నీరు విడుదల చేయడం అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ డ్యాంలో 505అడుగుల నీటి మట్టం ఉన్నప్పుడు నీరిచ్చి పంటలను రక్షించామని నేడు 515 అడుగులున్న, కాళేశ్వరంలో 100 టీఎంసిల నీటి నిల్వ ఆపదలో ఇవ్వకుండా నేడు విడుదల చేయడం విడ్డురంగా ఉందని ఆయన అన్నారు. సాగర్ ఎడమ కాల్వ పైన ఎత్తిపోతల పథకాల ద్వారా అదేవిధంగా మేజర్ కాల్వల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. తూములన్నీ కట్టేసి ఖమ్మం జిల్లాకు నేటితరలింపు తగదని, ఈ విషయంలో జిల్లా మంత్రులు స్పందించక పోవడం చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా రైతుబంధు, 2 లక్షల రుణ మాఫీ, క్వింటల్ దాన్యానికి రూ.500లు బొనస్ ఏమైందని ప్రశ్నించారు. ప్రతిపక్షం నిర్మాణాత్మక విమర్శలను పట్టించుకోవడం లెదని ఆరోపించారు. విద్యుత్, మిషన్ భగీరథ నిర్వహణ సక్రమంగా లేదని, పరిపాలన ఎలా చేయాలో తెలియదని, పరిపాలన అంటే బాధ్యత అనేది వారికీ అర్థం కావడంలేదన్నారు. ప్రభుత్వ అసమర్థ పాలనకు నిరసనగా పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో ఉదయం 10 గంటలనుండి 11 గంటల వరకు దీక్ష, నిరసన ప్రదర్శన చేపట్టిన్నట్లు కార్యక్రమానికి పార్టీ నాయకుల తో పాటు రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని రైతుల ఆవేదనను ప్రభుత్వానికి చేరేలా నినదించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి షోయబ్, టిఆర్ఎస్ నాయకులు గడగొజు ఏడుకొండలు, చౌగాని భిక్షం గౌడ్, రవి నాయక్, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పిటిసి ఆంగోతు లలిత హతిరం, ఎంపీపీ బాలాజీ నాయక్, పాశం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి షోయబ్, టిఆర్ఎస్ నాయకులు గడగొజు ఏడుకొండలు, చౌగాని భిక్షం గౌడ్, రవినాయక్, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పిటిసి ఆంగోతు లలిత హతిరం, ఎంపీపీ బాలాజీనాయక్, పాశం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరంలో పాల్గొని దేశంలో అనేక సంస్కరణలను చేపట్టిన మహా యోధుడు.. బాబు జగ్జీవన్ రాం.ఎమ్మెల్యే..





**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 సూరారం డివిజన్ సూరారం మెయిన్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రాం భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అంచెలంచెలుగా ఎదుగుతూ భారతదేశంలో ఎన్నో సంస్కరణలు చేపడుతూ ఉప ప్రధానిగా స్థాయికి ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ ను ఆశయ సాధనకై అందరూ పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గట్టు అశోక్, భూదాల విజయభాస్కర్, సభ్యులు ఆర్.సిద్దయ్య, అమర్ బాబు, రవీందర్, బుచ్చన్న, సత్యనారాయణ, జీజే.రత్నం, అరుణ, వాణి, శ్యామల, అనిత, శివ, ఎన్.ఎస్. రాజు, ఎల్లయ పాల్గొన్నారు...

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి ఉత్సవాలు విగ్రహ కమిటీ చైర్మన్ ఎదుళ్ళ పృథ్వీరాజ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా సంఘాల నాయకులు అదేవిధంగా నాంపల్లి ఎస్సై లచ్చిరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ ఇది మహానీయుల మాసం వారోత్సవాలు జరుపుకునే మాసంగా ఉంటుందని అదేవిధంగా బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక న్యాయ పోరాట యోధుడు అణగారిన వర్గాల పోరాట యోధుడు విశిష్ట పార్లమెంటేరియన్ నిజమైన ప్రజాస్వామ్యవాది విశిష్ట కేంద్ర మంత్రి సమర్థ పరిపాలనాదక్షుడు అసాధారణ ప్రతిభావంతుడైన వక్త అతను మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నాడు సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడాడు భారతీయ రాజకీయాల్లో అర్ధ శతాబ్దానికి పైగా నిబద్ధత అంకితభావం భక్తితో విస్తరించాడు బాబూజీ ఇంద్రాణి దేవిని జూన్ 1935లో వివాహం చేసుకున్నారు. ఇంద్రాణి దేవి స్వయంగా స్వాతంత్ర్య సమరయోధురాలు విద్యావేత్త ఆమె తండ్రి డాక్టర్ బీర్బల్ ప్రఖ్యాత వైద్య నిపుణులు బ్రిటీష్ సైన్యంలో ఉన్నారు 1889-90 నాటి చిన్-లుషాయ్ యాత్రలో చేసిన సేవలకు గాను అప్పటి వైస్రాయ్ లార్డ్ లాన్స్‌డౌన్ ద్వారా విక్టోరియా మెడల్‌ను అందుకున్నారు. వారికి 17 జూలై 1938న కుమారుడు సురేష్ కుమార్ 1945 మార్చి 31న కుమార్తె మీరా జన్మించారు. సురేశ్ కుమార్ 21 మే 1985న కన్నుమూశారు. తను బ్రతికి ఉన్నంతకాలం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశాడని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు ఇరిగి సుధాకర్, అడ్వకేట్ కోరే శ్రీనివాస్, కర్ని యాదయ్య, గాదె పాక రవి, బుష్పక నరసింహ, నేరళ్ల రవి, గడ్డం శ్రీను, ఎదుళ్ళ వెంకటయ్య, గిరి,తరులు పాల్గొన్నారు.

## జనగామ లో ఘనంగా డా. బాబూ జగ్జీవన్రామ్ జయంతి....


**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా డాక్టర్ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఈ సందర్భంగా... పూల మాల వేసిన జనగామ శాసనసభ్యులు గౌరవనేయులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వాతంత్ర్య సమరయోధులు, దళితుల వికాసం కోసం కృషి చేసిన భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్, జయంతి సందర్భంగా, ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరం పునరంకితం అవుదాం...

## నాంపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

### మత విశ్వాసానికి మత సామరస్యానికి రంజాన్ ప్రతీక ఇఫ్తార్ విందు - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ సమీపంలోని మజీద్ వద్ద పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలతో పవిత్రమైన రంజాన్ నిర్వహిస్తారని అన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్, మహమ్మద్ షర్ఫుద్దీన్, ఎస్కే ఇస్మాయిల్, మాజీ కోఆప్షన్ సభ్యులు నాంపల్లి హనుమంతు, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, అడ్వకేట్ కోర కిషన్, మాజీ వార్డ్ సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్నె యాదయ్య, మహాత్మా, కొండయ్య, సత్తయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని సోదర భావాన్ని పెంచేవి ఇఫ్తార్ విందులు.కౌన్సిలర్...



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

మేడ్చల్ పురపాలక పరిది లో 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మేడ్చల్ పట్టణంలోని గౌస్ పాక్ చిల్లా దర్గా వద్ద ఇఫ్తార్ విందు,తదనంతరం నమాజ్ చదివిన ముస్లిం సోదరులు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో చేసే ఉపవాసదీక్షలు స్ఫూర్తిదాయకమని కౌడే మహేష్ కురుమ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహమ్మద్ సాబేర్,షేక్ ఇబ్రహీం,సయ్యద్ అఖిల్, మహమ్మద్ యూనుస్ పాషా,రఫీక్,ఆబెద్, ఉమ్మర్,అక్రమ్,పె ామద్,హుస్సేన్,లాయక్ ఆలీ, కమలుద్దీన్, మోలానా,మాజిద్,బ బ్లూ,రంజు,షాను,అప్పు,సోను,సమీర్,సోహెల్,ఆమీర్,అర్షద్,అజ య్,అన్ను,సోహెల్,ఆలీ మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కౌడే నాగేందర్ కురుమ,పెంజర్ల భాస్కర్ యాదవ్,మొలంగిరి విజయ్ కుమార్ చారి,మనోజ్ బీ ఆర్ ఎస్ పార్టీ. నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ. నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా శుక్రవారం మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన నాంపల్లి నరేష్ బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ బి లచ్చిరెడ్డి తెలిపారు. శనివారం అతనిపై బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహించిన సహకరించిన చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

## తాడి చెట్టు మీద నుండి కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు పాండు తండ్రి సత్తయ్య వయస్సు (48) సంవత్సరాలు అనే వ్యక్తి రోజు వారీ వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాడి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడటంతో వెంటనే గమనించిన తోటి గీత కార్మికులు వెంటనే దగ్గరలోని రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. వైద్యుల పరిశీలనలో నడుము వెన్నుపూస మరియు ఎడమ కాలు కి బలమైన దెబ్బలు తగిలినట్టు నిర్ధారించారు. గీత కార్మికునికైన గాయాలు స్కానింగ్ రిపోర్ట్ ల ప్రకారం మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.



## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

భారత దేశ తొలి ఉప ప్రధాని, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన, బడుగు బలహీన వర్గాల నేత డా!! బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ మహనీయుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వారి బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, పార్టీ ముఖ్య నాయకులు మచ్చ సత్యం, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, జంపి తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## 13న నల్గొండలో సెమినార్, రక్తదాన శిబిరం



వార్త 8లో


www.aakshitha.com

People's voice



# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 6 ఏప్రిల్ 2024 పేజీలు : 8


# జగ్జీవన్ ఆశయ సాధనకు కృషి

## కలెక్టర్ హరి చందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,రాజకీయవేత్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్ శ్రీనివాస్, జిల్లా అధికారులు పూలమాలు...మిగతా 2లో



## బాబు జగ్జీవన్ కు నివాళులర్పించిన దళిత సంఘాలు

వార్త 8లో

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చేర్యాల,ఏప్రిల్ 5 అక్షిత ప్రతినిధి:**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార యాదగిరి, ఆడెపు నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు చెంద్రయ్య, ఆగం రెడ్డి, తడక లింగం, మహిపాల్ రెడ్డి, ఉపేందర్, వెంకటయ్య, కాటం శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, నాగుల వెంకటేశం, నీలం సన్నీ, బుడిగే రమేష్, భూమని బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కు గుడ్ బై



### అంతా హస్తం గూటికి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### మూకుమ్మడి రాజీనామాలు

### జానాకు మళ్ళీ పూర్వ వైభవం

**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల నుండి ఎంపీటీసీలు, జడ్పిటిసిలు బి ఆర్ఎస్ పార్టీ పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నల్గొండ పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఈ ఎన్నికలలో గెలిపిస్తామని మూకుమ్మడిగా తెలిపారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీలోని రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో జెడ్పి వైస్ చైర్మన్ ఈరిగి పెద్దలు,...మిగతా 2లో



## జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

వార్త 8లో



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

వార్త 8లో

# ఢిల్లీలో మోడీ, భువనగిరిలో బూర గెలుపు ఖాయం

**తనను గెలిపిస్తే ప్రజా నాయకుడిగా, ప్రజా వైద్యుడిగా సేవలందిస్తా**

**300 కోట్ల నిధులను పంచుకు తిన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**మీడియాతో మాట్లాడిన భువనగిరి లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ నియోజకవర్గం నుంచి తాను, ఢిల్లీలో నరేంద్ర మోడీ విజయం ఖాయమని భువనగిరి నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం చిట్యాల మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయిన నావ లాంటిదని ఆ పార్టీకి ఢిల్లీలో గల్లీలో నూకలు చెల్లిపోయాయని విమర్శించారు.కేసీఆర్ పై కోపంతోనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు తప్పా కాంగ్రెస్ మీద నమ్మకంతో కాదన్నారు. గతంలో తాను ఎంపీ అభ్యర్థిగా ఉన్నప్పుడు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం 9 వేల కోట్ల నిధులు తీసుకువచ్చి భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. అలాగే ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాది గాని కాలువల పూర్తి కోసం 300 కోట్లు మంజూరు చేయిస్తే అప్పటి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆ నిధులను పంచుకుని తిన్నారని ఆరోపించారు.ఇలాంటి నీచ, అవినీతి రాజకీయాలకు ఒడిగట్టిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్, లిక్కర్ స్కాం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపైనే దృష్టి సారించింది తప్ప ప్రజా సంక్షేమంపై కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాటకు ముందు నా దగ్గర నిధులు లేవని కాలికుండలు మాత్రమే ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈసారి ఎన్నికల్లో తాను రెండు లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అలాగే కేంద్రంలో బీజేపీ సుమారు 400 సీట్లను గెలుచుకోనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం యావత్తు మోడీ పాలన కోరుకుంటుందని, ఎప్పుడూ లేని విధంగా భారీ మెజార్టీతో బీజేపీ హ్యాట్రిక్ కొట్టబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి సస్పెండ్ చేయాలి

**-పోడు భూముల ఘర్షణపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సామేలుపై అక్రమ కేసిన ఎత్తివేయాలి**

**-పిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు**

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

సత్తుపల్లి పోడు భూముల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనులు గిరిజన మహిళలపై దుర్భాసలాడుతూ విచక్షణారహితంగా దాడిచేసిన విషయంలో సదరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని పోడు భూము సాగు విషయంలో జరిగిన గొడవలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటికి తెలియజేయాలని టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు రుద్రాక్షపల్లి చంద్రాయపాలెం గిరిజనులు పోడు సాగు విషయంలో జరిగిన గొడవలో సీఐ తో పాటు వచ్చిన పోలీసులు సహనం కోల్పోయి గిరిజనుల పట్ల అసభ్య పదజాలంతో దుర్భసలాడుతూ విచక్షణ రహితంగా తలలు పగలకొట్టారని ఆరోపించారు. అదనపు పోలీసు బలగాలతో గిరిజనులు, గిరిజనుల మహిళలను పోలీస్ స్టేషన్లోకి తీసుకువెళ్లి విపరీతంగా కొట్టి దాడిచేసిన పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేయడంతో పాటు సస్పెండ్ చేయాలని నిజ నిర్ధారణకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామ్యూల్ జిల్లాలో జన బలగం కలిగి మల్లు నందినికి ఎంపీగా అవకాశం ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేయడం పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని ప్రజల మధ్య బలంగా మాట్లాడుతున్న మద్దిశెట్టి సామేలుపై రాజకీయ కక్షతో అణచివేసే కుట్ర కొనసాగుతోందని అందులో భాగంగానే శామ్యూల్ ను అక్రమకేసులో అరెస్టుచేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు గమనిస్తు న్నారని రాజకీయాధికారం ఎవరికీ ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ కు గుడ్ బై



(మొదటి పేజీ తరువాయి)

పెద్దవూర జెడ్ పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, వుట్లపల్లి సత్యనారాయణ,ఎక్స్ మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముందా రఘువీర్ బిన్నీ,పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బత్తుల సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య,ఒకటో వార్డు అధ్యక్షుడు శీలం వెంకటయ్య యాదవ్, మూడవ వార్డు అధ్యక్షులు ఊర శ్రీనివాస్, ఐదవ వార్డ్ అధ్యక్షులు సిరికొండ మధు, ఏడవ వార్డు అధ్యక్షులు గుజ్జుల కొండలు, పదవ వార్డు అధ్యక్షులు సురేష్,, 11వ వార్డు అధ్యక్షులు జాల కోటయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు కందల వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు మాధవి, విజయ, ముస్లిం మైనార్టీ నాయకులు, గౌడ సంఘం గౌడ సంఘం ప్రెసిడెంట్ నిరంజన్, రాకేష్, ఇర్ఫాన్ ,నగేష్,రాము,గుర్రంపోడు నాయకులు, ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు, జిల్లా నాయకులు,ముత్యాలుమండల పార్టీ అధ్యక్షులు వెలుగు రవి, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, పెద్దవూర, గుర్రంపోడ్, నిడమనూరు,త్రిపురారం,మండలాల నుండి సుమారు 500 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

# జగ్జీవన్ ఆశయ సాధనకు కృషి





(మొదటి పేజీ తరువాయి)

వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# తెలంగాణ జన జాతరను విజయవంతం చేయండి

## –ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఈ నెల 6 న తుక్కగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలంగాణ జన జాతరను విజయవంతం చేయాలని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పీసీసీ ఇన్చార్జి శివ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హస్తం అగ్రనాయకత్వం అధ్యక్షతన తెలంగాణ గడ్డపై ప్రకటించే మేనిఫెస్టో దేశ దశ దిశను మార్చనుందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలను ప్రకటించ నుందని తెలిపారు. దేశంలో అందరూ ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ కాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర, జోడో న్యాయ యాత్ర చేసి కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించారాని అన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ రాజ్యాంగ బద్ధ సంస్థలను ఉపయోగించుకొని రాచరిక పాలన సాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ నిరంకుశ విధానానికి తుక్క గూడ సభ నుండే చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి వేలాది సంఖ్యలో కార్యకర్తలు తరలి తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గం పార్లమెంటరీ పీసీసీ ఇంచార్జ్ శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా ఖమ్మంకు ఎంతో ప్రాధాన్యత ఉందని




అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన జిల్లా ఖమ్మం అని అందుకు ఖమ్మం జిల్లా వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. అదేవిధంగాదేశంలో బిజెపి విధానాలతో ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను మంట కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిని గద్దె దించడానికి తెలంగాణ అసెంబ్లీలో ఇచ్చిన మెజారిటీని రాహుల్ గాంధీకి ఇచ్చి ప్రధానిగా చేద్దాం అని అన్నారు. నిరుద్యోగ శ్రామిక మహిళా కార్మిక కర్షక అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా మ్యానిఫ్యాస్టో రూపొందించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా నుండి అత్యధిక మంది తరలి వచ్చి జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు 8 వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా సేవాదల్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సేల్ ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు నగర గడ్డి కొప్పుల ఆనందరావు సీనియర్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ పేరం యశ్వంత్ మహిళ నాయకురాలు కొత్తపల్లి పుష్ప డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాదిగ కుల దండోరా ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు 116 వ జయంతి ఉత్సవాలను ఖమ్మం జిల్లా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ మాదిగ కుల దండోరా రాష్ట్ర ఆధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 27 ఏళ్లకే శాసన మండలి సభ్యుడుగా ఎన్నికై అతి చిన్న వయసులో రికార్డు సృష్టించిన స్వతంత్ర సమరయోధుడు 33 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉంటూ భారతదేశ ఉప ప్రధానిగా చాలా కాలం పనిచే చేసిన వ్యక్తి దేశంలో ప్రజాస్వామ్యం నిర్మాణానికి కృషిచేసి వ్యక్తి ఆయనే భారతదేశ అమూల్య రత్నంగా పిలవబడే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన జీవితకాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్లు రాజకీయ జీవితం గడిపిన మహా వ్యక్తి అందుకే పొలిటికల్ కింగ్ మేకర్ అని పిలుస్తారన్నారు. చరిత్రలో ఎంతోమంది రాజకీయ జీవితం లో ఉన్న చరిత్ర గతిని సాధించిన వారు అది కొద్ది మంది ఉంటారు. సానుకూల దృక్పథం విశిష్టమైన అధ్యయనం ఆత్మవిశ్వాసం ఒప్పించే గుణం గొప్ప మేధాశక్తి గలవారని ఆయననూ కోనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర మహిళా కన్వీనర్ బెల్లంకొండ శ్యామల మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీనివాస్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు కొత్తపల్లి మధు మాదిగ చెరుకుపల్లి చిన్న బద్రి మాదిగ కొండ వెంకటేశ్వర్లు పోకల వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# రామాలయం మొదటి వార్షికోత్సవం.. నిమ్మల నవీన్

**అక్షిత న్యూస్**

**మాడుగులపల్లి:**



మండలం పరిధిలోని ఇసుక బావి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గత సంవత్సరం రామాలయం ప్రారంభోత్సవం అవడం జరిగింది. ఈరోజుతో ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఉన్నటువంటి అందరూ గుడి దగ్గరికి వచ్చి మొదటి వారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మల నవీన్ రెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సస్యశ్యామల ంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు.

# చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన మహిళా ఎ.ఎస్. ఐ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మండుటెండలో పాదచారులకు దాహార్తి తీర్చాలనే సంకల్పటంలో సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఎ. ఎస్. ఐ గా విధులు నిర్వహిస్తున్న సువర్ణ తన సొంత ఖర్చులతో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిసరాలల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పాదచారులకు స్వచ్ఛందంగా చేస్తోంది నీటిని అందిస్తోంది. శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాని సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ప్రారంబించారు.

# నేటి జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయండి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నేడు శనివారం సాయంత్రం నిర్వహింపబోతున్న తెలంగాణ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు, మహిళలు యువకులు, కార్మిక కర్షక మేధావులు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా జన జాతర బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించి కార్యకర్తలకు బూత్ లెవెల్ ఏజెంట్స్ కు సభను విజయవంతం చేయాలని దిశా నిర్ధేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇంచార్జి భవాని రెడ్డి, చామల అనిల్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, జనగామ నియోజకవర్గంలోని మండల,అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.




# మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**జవహర్ నగర్ కాప్రా అక్షిత ప్రతినిధి**



జవహర్ నగర మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జివన్ రాం జయంతి సందర్భంగా జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ప్రధాన కార్యదర్శి మొగిలి పాక పరశు రామ్ ఆధ్వర్యంలో బాలజీనగర్ లోని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు, జవహర్ నగర్ అన్ని రాజకీయపార్టీల నాయకులు అధికారులు కుల ప్రజా సంఘాల నాయకులు ముస్లిం మైనారిటీ నాయకులు పత్రికా సోదరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు కులమతాలకు అతీతంగా ఎంతో ఘనంగా నిర్వహించారు. వారందరికీ మహనీయుల ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గ్రేటర్ వరంగల్ దోమల నివారణ చర్యలు కాగితాల్లో ఫుల్, క్షేత్రస్థాయి లో నిల్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగర పాలక సంస్థ విలీన గ్రామాలతో సహా దోమల నివారణ చర్యలు చేపట్టని బల్దియా అధికారులు తూతూ మంత్రంగా క్షేత్రస్థాయిలో నివారణ చర్యలు చేపడుతున్న క్షేత్ర సిబ్బంది మహా అయితే అధికారులు ప్రజాప్రతినిల ఇండ్ల ముందే నివారణ చర్యలు మురికివాడలు పేదల నివసించే ప్రాంతాలు కనీసం నెలకు ఒకసారి కూడా క్షేత్రస్థాయి నివారణ చర్యలు చేపట్టలేకపోతున్న మలేరియా శాఖ రాజకీయ నాయకులు రాజకీయాల్లో బిజీ ఉండగా అధికారులు మమ్మల్ని ఎవరు పట్టించుకున్నారులే అనే ధోరణిలో హాజరులు వేయించుకునే వరకే తమ విధిగా భావిస్తున్నారు పనులు చేయడం లేదని పౌరులు ప్రశ్నిస్తే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులతో ఫోన్లు చేయించడం అధికారులను బెదిరించడం క్షేత్ర సిబ్బందికి పరిపాటుగా మారింది ఇటీవల పౌరుగు సేవలు చేస్తున్నటువంటి వారు ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ రాజకీయ పార్టీలో మారుతూ పన్నులు కడుతున్నటువంటి ప్రజలకు సేవలు చేయకుండా కేవలం అధికారులకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ఇండ్లలో సేవలు చేయడానికి సుముఖంగా ఉన్నట్లు హాజరు మాత్రం వేసుకుంటే సరిపోతుందని హాజరు వేళలో దర్శనమిస్తూ ఇంకా కొంతమంది ఉద్యోగులు అయితే తమ పేర్ల మీద ఇంకొకరిని పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు వారు ఇక్కడ ఉన్నారా ఎక్కడ ఉన్నారు తెలియని పరిస్థితుల్లో అధికారులు చెవులు ఊపుకుంటూ హాజరు వేస్తున్నారు.ప్రజలు దొమలతో రోగాలొచ్చి మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్, వచ్చి ఆసుపత్రి పాలైన పట్టింపు లేని పాలకులు ఇప్పటికైనా బల్దియ కమిషనర్ గా ఉన్నటువంటి ఐఏఎస్ అధికారి దోమల నివారణ చర్యలు చేపట్టి నగర ప్రజలను కాపాడాలని క్షేత్రస్థాయి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా అధికారులపై ప్రజలకు జవాబుదారీతనం కలిగేలా కృషి చేయాలని మురికివాడల ప్రజలు కోరుకుంటున్నారు

# ఐకెపి సెంటర్లోనే ధాన్యం అమ్మకాలు చేయాలి...

**ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్:సత్యనారాయణ....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



రైతుల పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు సెంటర్లలోనే అమ్మకాలు చేయాలని ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడ్వైజరీ కమిటీ సభ్యులు, మహిళలు, రైతులతో కలిసి శుక్రవారం రోజున ఆయన ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సదుపాయాలు చేస్తూ, ప్రభుత్వం ప్రకటించిన ధరకు విక్రయించి రైతులందరూ ఐకెపి కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలన్నారు. అర్తి వ్యాపారులకు ఇచ్చి, దళారుల వద్ద మోసపోవద్దన్నారు... కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధర: 2203, కామన్ గ్రేడ్ ధర:2183 పొందవచ్చు అన్నారు. రైతులకు ఎలాంటి పైరవీలు లేకుండా వారి బ్యాంకు ఖాతాలోనే వారంలోపు డబ్బులు జమ అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు బండ నిర్మల మహేశ్వరి మేక పద్మ హమాలీ సంఘం నాయకులు కొడవలూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు గా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి...

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల చిన్న రామచర్ల గ్రామానికి చెందిన పిన్నింటి కావ్య శ్రీ రెడ్డిని... జనగామ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలుగా, నియమిస్తున్నట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీత రావు, జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పై నమ్మకంతో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీత రావు, మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డికు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత కొంతకాలంగా పార్టీ కోసం, కష్టపడినందుకు గుర్తించి, పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎంపీ ఎలక్షన్లో మహిళలను ఎంతో చురుకైన పాత్ర పోషిస్తామని ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ప్రతి మహిళకు అందే విధంగా కృషి చేస్తానన్నారు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జనగామ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ వచ్చే విధంగా మహిళల మంతా కృషి చేస్తామని తెలిపారు. జనగామ జిల్లా అధ్యక్షులు బడికే ఇందిరతో పాటు నేను కూడా చేయి చేయి కలిపి ప్రతి పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో బనుక శివరాజ్ యాదవ్, పిన్నింటి నారాయణరెడ్డి, జంగిటి విద్యానాథ్, వేముల వెంకట్ గౌడ్, పిన్నింటి బాపురెడ్డి, బందారం క్రాంతి, గార్లపాటి మహిపాల్ రెడ్డి, దిడ్డిగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులుగా ఎల్. వెంకటేష్ ముదిరాజ్ కు నియామక పత్రం అందజేత

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి... శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎల్. వెంకటేష్ ముదిరాజ్ ని నియమించి నియామక పత్రం అందజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్. అంకిత భావంతో పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జగదీశ్వర్ గౌడ్ ఈ సంధర్భంగా అన్నారు. అనంతరం ఎల్ వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్ష ుడిగా నియమించిన శేరిలింగపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కి ధన్యవాదాలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గచ్చిబౌలి డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్ పాల్గొన్నారు.



# వడదెబ్బ పై అప్రమత్తంగా ఉండాలి .. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



ఉష్ణోగ్రతలు నానాటికి పెరుగుతుండడం, ఎండకు తోడు వడగాలులు సైతం వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టరు చాంబర్ నందు జిల్లా ఆదనపు కలేక్టర్ బిస్ లత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి వడదెబ్బ పై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎండ నుంచి రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉష్ణోగ్రత పెరుగుతున్న దృశ్యా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణ అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ ఏ.ఎన్.ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఖద్దరు దుస్తులు ధరించి , బయటకు వెళ్ళినప్పుడు గొడుగు చలవ కళ్లద్దాలు ధరిస్తే మంచిదని ఎండ వేడిమి కి శరీరంలో నీరు ఆవిరి కానందున దాహం వేసినా వేయకున్నా తరచుగా మంచినీళ్లు తీసుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, మద్యం కాఫీ టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ శంకర్, డిఎం శర్మ ,ఎఒ సుదర్శన్ రేడ్డి, యస్సి వేల్పర్ ఆదికారిణి లత, డిపిఆర్ఓ రమేష్ కుమార్, డి స్ ఓ మోహన్ బాబు,డి ఫ్ ఓ రూపేందర్ సింగ్,సి పీ ఓ ధున్నా శ్యామ్ ,వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ లు కేక్ కట్ చేసి సర్వోత్తమ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తండ్రి బాటలో పయనిస్తూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బైరు శైలేందర్, ఎలిమినేటి అభినయ్, చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, గడ్డం వెంకన్న, చెంచల శ్రీనివాస్, రహీం, రావుల రాంబాబు, కుందమళ్ల శేఖర్, గండూరి రమేష్ , ఆలేటి మాణిక్యం, గాజుల రాంబాయమ్మ, నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీ బ్యాడ్మింటన్ కోర్ట్ ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు..

**మేడ్చల్ అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిది బౌరంపేట్ లోని శుక్రవారం. నూతనంగా ఏర్పాటు చేసిన ర్యాలీ బ్యాడ్మింటన్ కోర్టును నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా.మాట్లాడుతూ ప్రజలకు సేవలను అందించి నుండి మన్ననలు పొందాలని తెలిపారు.వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెలు బాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ సర్గారి భీమ్ రెడ్డి, నాయకులు సర్గారీ రంగా రెడ్డి, సర్గారి రవీందర్ రెడ్డి, మాదాస్ నరేష్, కొసరు రవి, మల్లేష్, నిజాంపేట్ సోషల్ మీడియా కన్వీనర్ విద్యాసాగర్, నిర్వాహకులు అన్వేష్, సాగర్, చైతన్య, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

# దుండిగల్ పురపాలక లో ఘనంగా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక కార్యాలయంలో శుక్రవారం పురపాలక కమిషనర్ కే. సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఘనంగా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కమిషనర్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరులు చేశాడని ఆయనను స్ఫూర్తిగా. బాబూజీగా ప్రసిద్ధి చెందిన అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, దివంగత బాబు జగ్జీవన్ రామ్ ఆయన స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం కూడా ముందుకు పోవాలన్నారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ కె. సత్యనారాయణ రావు మేనేజర్ నరసింహులు, ఏ ఈ ప్రవీణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు కంప్యూటర్ ఆపరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.అనంతరం ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీజీవోస్ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా బీసీ సంక్షేమాధికారిణీ జీ జ్యోతి జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ జిల్లా నాయకులు నయూమ్ పాషా పి వీరస్వామి జే వెంకన్న జేవి రామకృష్ణ ఎన్వీ కృష్ణారావు పుష్ప రాజ్ బాలాజీ పగిడేపల్లి వెంకటేశ్వర్లు అదే విధముగా టీఎన్జీవోస్ జిల్లా నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటపల్లి శ్రీనివాసరావు జయపాల్ ఆయుష్ ప్రకాష్ శ్రీధర్ సింగ్ హనుమంతరావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి....**

సంఘ సంస్కర్తగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆర్.పి కాలనీలో డాక్టర్ శ్రీ.బాబూ జగ్జీవన్ రామ్ , డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతోకలసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్



# దేశ సంస్కరణ కోసం ఎంతగానో కృషి చేసిన గొప్ప మేధావి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్. బాబు జగ్జీవన్ రామ్. విగ్రహ ప్రతిష్టాపన కమిటీ . మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బి జె ఆర్ 117వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా నాయకులు బి జె ఆర్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. బి జె ఆర్ బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ అనేక సభలు, సమావేశాలు, ర్యాలీలను నిర్వహించారనీ. కానీ అంబేడ్కర్ స్వాతం త్ర్యం సిద్ధించే లోపే తన జాతి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని కోరుకున్న గొప్ప వ్యక్తి బి జె ఆర్ అని అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మిక శాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా పనిచేసి దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలను



తీసుకువచ్చారని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య, ఉపాధ్యక్షులు మల్యాల బాల్ నరసయ్య, మాజీ సర్పంచ్ గంధ మల్ల ఇస్తారి, గౌడ సంఘం నాయకులు వనమైన వెంకటేష్ గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు తేలు కంటి శ్రీనివాస్, పైసా రాజశేఖర్, తమ్ముడి మహేందర్, మంచాల శ్రీధర్, అల్వాల ఎల్లయ్య, జార్జ్, బల్లెపు యాదగిరి, అల్వాల అజయ్, పైసా బిక్షపతి, అల్వాల రాజు, కర్రె శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చిన్నకోడూర్ ,ఏప్రిల్ 5 అక్షిత న్యూస్:**

మండల పరిధి రామునిపట్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ అడుగుజాడలోని అందరూ నడవాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షిణతతో అఖండ భారతతో అఖండ భారతదేశానికి విశేష సేవలు అందించారు. డాక్టర్ బాబు జగ్జీమా రామ్ ఆయన జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధునికి ఇదే మనసు సుమాంజలి అని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ బొల్లం కుమార్,మాజీ వార్డు సభ్యులు కే .శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కే .గోపాల్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు,పి. శంకర్,అంబేద్కర్ మాజీ అధ్యక్షులు ఎన్ బాబు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, యోహాన్, ఎలేశం, రమేష్ లక్మణ్, తమిళనాడు భాస్కర్, మహారాష్ట్ర శ్రీనివాస్,రమేష్, మైనార్టీ సభ్యులు ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి తరం వారు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలి- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు యలమద్ది

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధుడు.గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త అందరూ అతనిని బాపూజీ అని పిలుస్తారు. భారత పార్లమెంటు సభ్యుడుగా అనేక సంవత్సరాల పాటు ఎన్నికయ్యారు. కేంద్రంలో అనేక మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారతదేశానికి ఉప ప్రధానిగా వ్యవహరించారు. 1935 లో అంటరాని వారి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించడంలో క్రియా శీలక పాత్రను పోషించాడు.గ్రామీణ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు చేశాడు. భారతదేశంలో అనేక కార్మిక సంక్షేమ విధానాలకు పునాది వేశాడు. అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 1971 లో ఇండియా- పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉండి తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించాడు.బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా ఏర్పడటంలో అతను కీలక పాత్రను పోషించాడు. కేంద్రంలో వ్యవసాయ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఇతని పదవి కాలంలోనే హరిత విప్లవం విజయవంతమైనది. స్వాతంత్ర పోరాట ంలో బాబు జగజ్జీవన్ రామ్ చాలా చురుకైన మరియు కీలక పాత్ర పోషించారు. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. భారత



రాజకీయాల్లో అర్థశాబ్దానికి పైగా నిబద్ధత, అంకితభావంతో పనిచేసిన బాబు జగజ్జీవన్ రామ్ జీవితం నేటి తరం వారు ఆదర్శంగా తీసుకొని పనిచేసినప్పుడు వారికి నిజమైన నివాళులర్పించిన వారమవుతామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు వైవి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర మండల బాధ్యులు రెబ్బ శ్రీనివాసరావు, హుస్సేన్ విజయఅమృత కుమార్ కట్టా శేఖర్ సోమ్లు నాయక్,ఎల్ సతీష్ ఎస్ రమణారావు రఫిక్ పాషా తాళ్లూరి చంద్రశేఖర్ గుడిపూడి శ్రీనివాసరావు పూనాటి వెంకటేశ్వర్లు సుదర్శన్ ప్రభాకర్ దయాకర్ రత్న కుమార్ రవికిరణ్ బిక్షం సోలా శ్రీనివాసరావు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టు కు నిరసనగా సామూహిక సత్యాగ్రహం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఈ నెల 7 న నూతన కలెక్టరేట్ వద్ద గల ధర్నాచౌక్ లో డిల్లి సిఎం అరవింథ్ కేజ్రీవాల్ అరెస్టు ను నిరసిస్తూ ఒక్క దినం సామూహిక సత్యాగ్రహం నిర్వహించనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా అద్యక్ష కార్యదర్శులు స్వర్ణ సుబ్బారావు గంధం పుల్లయ్య లు ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగు ఈ సామూహిక సత్యాగ్రహం నిరాహార దీక్షలు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు ప్రారంభిస్తారని వారు తెలిపారు.కేజ్రీవాల్ అరెస్టు ను ఖండిస్తూ వివిధ రాజకీయ పక్షాలు సామాజిక సంస్థలు ఈ శిబిరంలో సందేశం ఇస్థారని వారు తెలిపారు.ఆప్ వాలెంటీర్లు కేజ్రీవాల్ విదానాలు ఇష్టపడే సామాన్యులు ఈ సత్యాగ్రహం కార్యక్రమం లో భాగస్వాములు కావాలని కోరారు.పార్లమెంటు ఎన్నికల ప్రకటన రాగానే కేజ్రీవాల్ ను జైలులో నిర్భందించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని దేశంలో కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారం కు భయపడే మోదీ ఈ చర్యకు పాల్పడ్డారని వారు ఆరోపించారు.క్విడ్ ప్రొకో ద్వారా బిజేపి కార్పొరేట్ సంస్థలు నుండి వేలకోట్లు ఇడి ఐటి సిబిఐ లాంటి సంస్థల ద్వారా బయటపెట్టి కొల్లగొట్టింది తక్షణమే ఎలెక్టోరల్ బాండ్లు పై విచారణ జరిపించాలని వారు కోరారు.పాసిస్టు అవతారం ఎత్తిన మోదీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వారు కోరారు.అక్రమంగా అరెస్టు చేసిన కేజ్రీవాల్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సామూహిక నిరసన దీక్ష కార్యక్రమం జయప్రదం చేయాలని వారు ఆప్రకటన లో కోరారు.

# జనగామ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు వీరే... జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా జనగామ నియోజకవర్గం లోని మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత... జనగామ మండల అధ్యక్షునిగా లింగాల నర్సిరెడ్డి.., పట్టణ అధ్యక్షుడిగా చెంచారపు బుచ్చిరెడ్డి.., తరిగొప్పుల మండల అధ్యక్షుడిగా వగలబోయిన యాదగిరి గౌడ్.., బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా నూకల బాల్ రెడ్డి..., నర్మెట మండల అధ్యక్షుడిగా రాజబోయిన లక్ష్మీనారాయణ..లను మండల అధ్యక్షులుగా నియామకం చేసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తర్వులు జారీ చేసిన పత్రాలను డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం రోజున మండల అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు....



# ఓటు హక్కు ప్రాధాన్యతను విస్తృతం చేయండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఓటు హక్కు ప్రాధాన్యతను విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు.లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106%--% వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్ -2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ %�由% ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా శుక్రవారం వరంగల్ స్టేషన్ రోడ్ లో గల శరణ్య లాడ్జిలో దివ్యాంగులు( పి డబ్ల్యు డి) సీనియర్ సిటిజనులకు ఓటు హక్కు చైతన్యంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి నోడల్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లో రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కోవాలని పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు వృద్ధులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రధానంగా సీనియర్ సిటిజన్ లు వారి పిల్లలకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసి పోలింగ్ లో భాగస్వాములను చేయాలని, అర్బన్ ప్రాంతం లో పోలింగ్ శాతం తక్కువ గా నమోదు కావడం విచారకరమని, ఒక్క ఓటే కదా వేయకుంటే ఏమవుతుందనే ధోరణి వీడనాడాలని, దివ్యాంగులు శారీరకంగా వైకల్యం ఉన్నప్పటికిని మానసికంగా చాలా బలవంతులని పి డబ్ల్యు డి ఓటర్లను కూడా చైతన్యం చేసి




పోలింగ్ లో భాగస్వాములు అయ్యేలా చూడాల్సిన అవసరం ఉందని, పోలింగ్ సమయంలో పిడబ్ల్యుడి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ఉచితంగా ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా నోడల్ అధికారి తెలియజేశారు. ఈ సందర్భం గా పి డబ్ల్యు డి సీనియర్ సిటిజన్ లతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహింపజేశారు. అంతకు ముందు కళాజాత బృందం ద్వారా ఓటు హక్కు వినియోగం పై పాటల రూపం లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ విశ్వజ, డి ఎస్ డి ఓ సత్యవాణి, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, సీనియర్ సిటిజన్ లు డా. రాజేంద్రప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రావు, దివ్యంగ సంఘ నాయకులు రాజేందర్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పోచన్నపేటలో తాడి చెట్టు నుండి పడిన గీత కార్మికుడు...

## సత్తయ్య గౌడ్కు తీవ్ర గాయాలు...

## గీతా కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి: వెంకట మల్లయ్య గౌడ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన నర్మెట చిన్న సత్తయ్య గౌడు, తండ్రి ఈశ్వరయ్య ,కల్లుగీత కార్మికుడు రోజువారీ వృత్తిలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 10 గంటల %శ్రీ%5 నిమిషాలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాల్ జారీ కింద పడ్డాడు, నడుము, కాలుకు, దెబ్బలు తగిలినవి చెయ్యి విరిగింది. తోటి కల్లుగీత కార్మికులు కుటుంబ సభ్యులు జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్ కు తీసుకొచ్చారు. విషయం తెలవగానే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడు హాస్పిటల్ కు పోయి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నాడు నడుము వెన్నుపూస కాలుకు దెబ్బలు చెయ్యి విరిగిందని వీరిని హైదరాబాద్ కు తీసుకుపొమ్మని డాక్టర్ సూచించారు. బాల్నే వెంకట మల్లయ్య గౌడు , మాట్లాడుతూ ప్రభుత్వం నర్మెట చిన్న సత్తయ్య గౌడు కు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. అలాగే రోజురోజుకు ఎక్కడో ఒకచోట తాడి చెట్టు నుండి పడి మరణించడం అంగవైకల్యంగా అవుతున్నారు .దెబ్బలు తగులుతున్నాయి. ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు సేఫ్టీ మోకులు అందించి గీతా కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరారు. వారి కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఎక్స్ గేషయా ఇవ్వాలని డిమాండ్ చేశారు.... కేజీ కేఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొమ్మెన రాజయ్య గౌడు, బండపల్లి శంకరయ్య గౌడ్, వనమైన వెంకటేష్ గౌడు, బైరగోని వెంకటయ్య గౌడు , మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ గౌడు, కార్యదర్శి పోతుగంటి కృష్ణమూర్తి గౌడు ,టి సి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తీగల నాగేష్ గౌడు, ఆరె పాండు గౌడు, తీగల యాదగిరి గౌడు, గుండేడు మల్లేశం గౌడు, నర్మెట బాలరాజు గౌడు, తీగల శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, చంద్రయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకుని మృతి పట్ల పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు, సీనియర్ రాజకీయ నాయకుడు పాక సుధాకర్ మరణించగా అతడి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

# ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన యాదవ సంఘం పెద్దలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామం శ్రీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా, యాదవ సంఘం సభ్యులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా సంఘం యొక్క సమస్యలను, అవసరాలను వివరించడం జరిగింది. వేముల వీరేశం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తీర్పాల మలయ్య యాదవ్, కార్యదర్శి బెల్లి లింగస్వామి యాదవ్, ఉపాధ్యక్షులు రేపాక లింగస్వామి యాదవ్, డైరెక్టర్లు సాగర్ల శేఖర్ యాదవ్, జాల చంద్రయ్య యాదవ్, దగ్గుల గోపాల్ యాదవ్, మచ్చ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరువు శివకృష్ణ ఆధ్వర్యంలో

**జవహర్ నగర్ అక్షిత ప్రతినిధి**

జవహర్ నగర్ కాప్రా మల్కాజ్గిరి జిల్లానిత్యం దివ్యాంగులకు వృద్ధులకు గ్రోసరీ ఓల్డ్ ఏజ్ హోమ్ వాళ్లకు ఫుడ్ డొనేట్ చేస్తూ ఈ ట్రస్ట్ ద్వారా సేవా భారతి ఆర్గనైజేషన్ సభ్యులు చెరిపల్లి గౌతం సహకారంతో జవహర్ నగర్ వికలాంగుల కాలనీలో నిరుపేద వికలాంగులకు వీల్ చైర్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ గారు హాజరై ఆ ట్రస్టుకు ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది కాలనీ వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# 13న నల్గొండలో సెమినార్, రక్తదాన శిబిరం

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం ఉన్న ఈ సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు వెనుకబడిన తరగతులు ఇంత స్వేచ్ఛగా బతకడానికి కారణం మహనీయులని, అలాంటి మహనీయుల జయంతుల సందర్భంగా ఏప్రిల్ 13న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో సెమినార్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ జిల్లా కెంద్ర ఆసుపత్రిలో రక్తాదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం మిర్యాలగూడలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగే రక్తదాన కార్యక్రమం జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమీడాలా పరశురాములు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను భారత రాజ్యాంగాన్ని మార్చే పరిస్థితిలో ఉన్నారన్నారు ఈ మధ్యకాలంలో బిజెపి ఎంపీ బిజెపి నాయకులు చేస్తున్న ప్రకటనలు చూస్తే మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తీసేస్తామని రద్దు చేస్తామని ఒకపక్క మాట్లాడుతుంటే మరొక పక్క బిజెపి నాయకులు మాత్రం రాజ్యాంగానికి కట్టుబడి మేము అలా అనలేదని మాయమాటలు చెబుతున్నారు. అంబేద్కర్ ఆశయాలు నిలబడాలంటే భారత రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. ఇప్పటికైనా భారత దేశంలో ఉన్నటువంటి వెనకబడిన తరగతుల ప్రజలందరూ మేలుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య మాల మానాడు జాతీయ నాయకులు ముండ్ల గిరి కాంతయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు దైద దేవయ్య బొంగరాల వెంకటయ్య విద్యార్థి నాయకులు క్రాంతి రణధీవే రమేష్ పాల్గొన్నారు.

# జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

**నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ బస్టాండ్ లో నందికొండ మున్సిపాలిటీ మాదిగ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్‌లి జయంతి వేడుకలు సందర్భంగా ఆ గొప్ప యోధుడికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. జైవీర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించినరు అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాదిగ సోదరులు, నందికొండ వైస్ చైర్మన్ , నాగరాణి విక్రమ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు సుమన్ గుంటి కోటేశ్వరరావు జంగయ్య ల్యాబ్ కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బాబు జగ్జీవన్ రావు అభిమానులు, మహిళాలులి పాల్గొనడం జరిగింది.

# సూరారం అంబేద్కర్ భవన్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి పురస్కరించుకొని సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ భవనం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ ఘనమైన నివాళులు అర్పించారు మేడ్చల్ జిల్లా నాయకులు రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ చూపిన బాటను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని అదే విధంగా ఆయన సేవలు మరువరానియి అని పలువురు వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ నాయకులు సంఘీ మహేష్ మాదిగ మేడ్చల్ జిల్లా మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమీ కలుమూరి కురుమయ్య గడ్డం కురుమయ్య మాదిగ దళిత నాయకులు సాంబ తదితరులు పాల్గొన్నారు...

# బాబు జగ్జీవన్‌కు నివాళులర్పించిన దళిత సంఘాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో రామచంద్రగూడెం వై జంక్షన్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో దళితుల ముద్దుబిడ్డ మహానేత దేశ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడినదని జగ్జీవన్ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో చంద్వా అనే గ్రామంలో జన్మించారని దళిత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా మేధావిగా రాణించారన్నారు. జగ్జీవన్ రామ్ పాఠశాలలో చదువుతున్నప్పుడు కుండలో నీటిని తాగడానికి ఆధిపత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో దీనిని సహించలేక కుండను పగలగొట్టి నిరసన వ్యక్తం చేసిన మహా నాయకుడన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు డాక్టర్



జె.రాజు టి.అశోక్, వి.మట్టయ్య, యం.కొండల్, యం.కాంతయ్య, కొడిరెక్క మల్లయ్య, టి.సైదులు, ఎన్.నాగభూషణం, టి.అంజి, యం.శ్రీను, డి.నాగేష్, కే.హరీష్, జి.రాజు, మురళి, వి.సైదమ్మ, ఎస్.నాగరాజు, వెంకటేశ్వర్లు జయరాజు కొండల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బీజేపీ కి రాజీనామా చేసారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి పంపించారు. రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు, ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తన రాజీనామా లేఖలో వెల్లడించారు.సీ.ఎం రేవంత్ రెడ్డి, ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి ల సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి కూన శ్రీశైలం గౌడ్ ని పార్టీలోకి ఆహ్వానించారు. కూన శ్రీశైలం గౌడ్ తో పాటు ఆయన సోదరుడు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ. కౌన్సిలర్ రాము గౌడ్ లు కాంగ్రెస్ లో చేరారు.త్వరలోనే ఆయన అనుచర గణం, మిగతా బీజేపీ క్యాడర్ కాంగ్రెస్ లో చేరుతారని తెలిపారు. పార్టీలో చేరిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసం నుండి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావించి, ఆ అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని



తెలిపారు. తాను 27 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, ఘర్ వాపసీ లో భాగంగా మళ్ళీ కాంగ్రెస్ లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తానని, మరోసారి మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి పరిశీలకులు శోభారాణి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నేతలు కోలన్ హన్మంత్ రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి, జోత్స్నా శివారెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**చేర్యాల,ఏప్రిల్ 5 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో యూకేజీ మరియు ఐదో తరగతి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేసి గ్రాడ్యుయేషన్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాలకిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ, రానున్న అకాడమిక్ విద్యా సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలతో యాక్టివిటీ బేస్ లర్నింగ్ రైటింగ్,రీడింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కొరకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కింగ్స్టన్ బి.ఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ సిహెచ్ అనంతరెడ్డి మరియు లైఫ్ కోచ్ బొడ్డు వినోద్ కుమార్ పాల్గొని అకాడమిక్ ఎక్సలెన్స్ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొని నృత్యాలు చేయగా,తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

